www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


యాదాద్రి భువనగిరి | శుక్రవారం 11, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 268 | పేజీలు: 08 | వెల: 5/

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం

### పార్టీ మైనార్టీ సెల్ సమావేశంలో హరీష్ రావు



హైదరాబాద్,జూలై10(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదామని బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ హైదరాబాద్ మైనార్టీ విభాగం సమావేశాన్ని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ తమది సెక్యులర్ ప్రభుత్వమని చెప్పుకొనే కాంగ్రెస్.. 20 నెలలు గడుస్తున్నా ఒక్క మైనార్టీనేతను మంత్రిగా చేయలేదన్నారు. హైడ్రా, మూసీ పేర్లతో రేవంత్ సర్కార్ ముస్లింల ఇళ్లను కూల్చి వారికి గూడులేకుండా చేసిందన్నారు. మైనార్టీల కోసం ఎన్నికల ప్పుడు హామీలు గుప్పించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటి అమలును పట్టించుకోవడం లేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పాలని మహమూద్‌అలీ, తలసాని, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మైనార్టీలను కోరారు.



## చైనాలో అధికార మార్పిడి తప్పదా..?

- కొంతకాలంగా అజ్ఞాతంలోకి జిన్‌పింగ్
- జిన్‌పింగ్‌ను తప్పించే పనిలో కమ్యూనిస్టులు
- ప్రపంచవ్యాప్తంగా చైనా రాజకీయాలపై చర్చ

బీజింగ్,జూలై10(వార్త వేదిక సూర్య): చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగి పోతున్నారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆయన అధికారం నుంచి తప్పుకోబోతున్నారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. కొంతకాలంగా జిన్‌పింగ్ బహిరంగ కార్యక్రమా లకు దూరంగా ఉండటం, బ్రిక్స్ సమావేశానికి హాజరు కాకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూర్చాయి. ఈ క్రమంలో చైనా అధ్య క్షుడు జిన్ పింగ్ అధికారాన్ని వీడబోతున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. నియంతృత్వ పోకడలతో చైనా మొత్తాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్న జిన్‌పింగ్ ఇప్పుడు ఎందుకు అనూహ్యంగా తప్పుకుంటున్నారన్నది అంతు చిక్కట్లేదు. మిగతా 2లో..



# ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి

### అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

### మీడియా సలహా కమిటీ తొలి భేటీలో స్పీకర్ ప్రసాద్ కుమార్

హైదరాబాద్,జూలై10(వార్త వేదిక సూర్య): తెలంగాణ ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ మొదటి సమావేశం గురువారం శాసనసభ భవనంలోని కమిటీ హాల్‌లో జరిగింది. ఈ సమా వేశంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా.వి.నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా కమిటీ చైర్మన్, కో చైర్మన్ కమిటీ సభ్యులకు స్పీకర్, చైర్మన్, మంత్రి, సెక్రటరీలు పుషగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో చైర్మన్ పరిపూర్ణాచారి మరియు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం, ప్రాధాన్య తలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ మిగతా 2లో..

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

- మూడు గేట్లు ఎత్తి నీటి విడుదల

శ్రీశైలం,జూలై10(వార్త వేదిక సూర్య): కృష్ణ బేసిన్‌కు వరద ప్రవాహం యధావిధిగా కొనసాగుతుంది. శ్రీశైలం జలాశయానికి 1,62 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతుండగా శ్రీశైలం ప్రాజెక్టు ఎగువన ఉన్న జూరాల12 సుంకేసుల ప్రాజెక్టు 13 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలంకు నీటిని వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంనకు లక్ష



అరవై వేల క్యూసెక్కుల ఇన్ ఎలో కొనసాగుతుండ డంతో ప్రాజెక్ట్ మూడు గేట్లను ఎత్తి దిగువ నాగా ర్జునసాగర్ ప్రాజెక్టు వైపుకు 81 వేల క్యూసెక్కులు కుడి ఎడమ గట్టు జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 67 వేల క్యూసెక్కుల నీటిని వదులుతుండడంతో నాగార్జునసాగర్‌కు మొత్తం 1లక్ష 48 వేల క్యూసెక్కుల నీటిని వదులు తున్నారు. ఎగువ కర్ణాటక మహారాష్ట్ర ను కురుస్తున్న వర్షాలకు జూరాల ఎగువన ఉన్న అలమట్టినారాయణపూర్ ప్రాజెక్టులకు ఇన్ ఎలో సాగుతుంది. మిగతా 2లో..



## సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్ రావు

- సుప్రీంలో పిటిషన్ వేయనున్న సిట్ అధికారులు

హైదరాబాద్,జూలై10(వార్త వేదిక సూర్య): ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదుసార్లు సుమారు నలభై గంటలపాటు ప్రభాకర్‌రావును సిట్ విచారించింది. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా ఎస్ఐబీ మాజీ చీఫ్ అధికారుల సహనాన్ని పరీక్షించారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు విచారణకు సహకరించకపోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రభాకర్ రావుకు ఉన్న రిలీఫ్ రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి వెళ్లారు. గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. పిటిషన్‌లో ప్రభాకర్ రావు మినహాయింపులు రద్దు చేయాలని కోరనున్నారు. ప్రభాకర్ రావును మిగతా 2లో..

## రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

- 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభం
- వచ్చే ఐదేళ్లలో పట్టాలకెక్కనున్న వెయ్యి కొత్త రైళ్లు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ,జూలై10(వార్త వేదిక సూర్య): రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది.



ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి మిగతా 2లో..



## బ్రిడ్జి దుర్ఘటనలో 15కు పెరిగిన మృతుల సంఖ్య

- మరో ముగ్గురి కోసం గాలింపు ముమ్మరం
- ఘటనపై విచారణ జరపాలని ప్రియాంక డిమాండ్

గాంధీనగర్,జూలై10(వార్త వేదిక సూర్య): ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్‌లో ఘోర దుర్ఘటన జరిగింది. వడోదర జిల్లాలోని పద్రా పట్టణ సమీపంలో గల మహిసాగర్ నదిపై నిర్మించిన 40 ఏళ్ల పురాత వంతెన బుధవారం ఉదయం కుప్పకూలిన విషయం తెలిసిందే. గంభీర బ్రిడ్జిలోని కొంత భాగం నదిలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య తాజాగా 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తుల ఆచూకీ ఇంకా లభించ లేదని జిల్లా మిగతా 2లో..

## మరోమారు యశోదాలో చేరిన కెసిఆర్

హైదరాబాద్, జూలై10 (వార్త వేదిక సూర్య): మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ మరోమారు ఆస్పత్రిలో చేరారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో వైద్యపరీక్షల కోసం చేరారు. వైద్యుల సూచన మేరకు ఆయన అడ్మిట్ అయ్యారు. కేసీఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. ఈ నెల 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పుడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు



మానిటర్ చేయడానికి రెండ్రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని, తర్వాత తర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటుందని డిశ్చార్జి సమయంలో వైద్యులు తెలిపారు. ఈక్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు. కెసిఆర్ వరుసగా ఆస్పత్రిలో చేరడంపై బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల గోల్‌మాల్

- సిఐడి విచారణలో వెలుగుచూసిన అవినీతి





హైదరాబాద్,జూలై10(వార్త వేదిక సూర్య): హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల రూపాయలు గోల్‌మాల్ మిగతా 2లో..


## పురోగతిలో అమెరికాతో వాణిజ్య చర్చలు

- వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్

న్యూఢిల్లీ,జూలై10(వార్త వేదిక సూర్య): అమెరికాతో వాణిజ్య చర్చలు నడుస్తున్నాయని వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గురువారం తెలిపారు. భారతదేశం అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో అగర్వాల్ ముఖ్య సంధాన కర్తగా ఉన్నారు. ఇప్పటికే పలుమార్లు అమెరికాతో వాణిజ్య చర్చలు జరిపారు. త్వరలోనే ఒక కొలిక్కి అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. వాస్తవానికి ట్రంప్ విధించిన డెడ్‌లైన్ గడువు జూలై 9తో ముగిసి




పోయింది. అయితే కొన్ని దేశాలకు ఆగస్టు 1 వరకు గడువు పొడిగించారు. అయితే అమెరికా.. భారత్‌లో వ్యవసాయం, పాడి పరిశ్రమపై మినహాయింపులు కోరుతోంది. ఈ రెండు మిగతా 2లో..



## ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ ప్రకంపనలు

- హర్యానాలోని జజ్జర్ కేంద్రంగా భూకంపం
- రిక్టర్ స్కేలుపై తీవ్రత 4.4గా ఉన్నట్లు గుర్తింపు

న్యూఢిల్లీ, జూలై10(వార్త వేదిక సూర్య): దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తరాదిలో పలు ప్రాంతాల్లో స్వల్ప భూకంపం వచ్చింది. గురువారం ఉదయం 9.04 గంటలకు ఢిల్లీఎన్‌సీఆర్‌తోపాటు దాని సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాల్లో భూమి కంపించింది. దీని తీవ్రత 4.4 గా ఉన్నదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. భూకంప కేంద్రం హర్యానాలోని జజ్జర్‌లో ఉన్నదని తెలిపింది. భూమి అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో ప్రకంపనలు సంభవించాయని పేర్కొంది. భూకంపంతో భయందోళనలకు గురైన ప్రజలు రోడ్లపైకి పరుగులు తీశారు. ఢిల్లీ రాజధాని పరిధిలోని నోయిడా, గజియాబాద్‌తోపాటు హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో కూడా భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. ఇలా ఉత్తర భారత వాసులను భూకంపం వణికించింది. దేశ రాజధాని ఢిల్లీ, మిగతా 2లో..



## కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో ఐదుగురు మృతి

- కల్తీ కల్లులో రసాయనాలు ఉన్నట్లు గుర్తింపు

హైదరాబాద్,జూలై10(వార్త వేదిక సూర్య): కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో ఇప్పటివరకు ఐదుగురు మృతి చెందారు. మొత్తం 37 మంది అస్వస్థతకు గురయ్యారు. నిమ్స్ ఆసుపత్రిలో 31 మందికి చికిత్స అందిస్తున్నారు. వీరిలో 27 మంది ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. నలుగురికి డయా లసిస్ చేస్తున్నట్లు చెప్పారు.
కూకట్‌పల్లి కల్తీ కల్లు కేసులో ఎక్సైజ్ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. రెండు రోజుల క్రితమే కల్లు శాంపిళ్లను అధికారులు పరీక్షలకు పంపారు. కూకట్‌పల్లిలోని పలు కల్లు దుకాణాల నుంచి ఈ నమూనాలు సేకరించారు. ఈ క్రమంలో వాటిని ల్యాబ్‌లో పరీక్షించగా.. మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# చైనాలో అధికార మార్పిడి తప్పదా..?

(మొదటి పేజీ తరువాయి)

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధికారాన్ని వీడబోతున్నారనే ఊహాగానాలు, అంతర్జాతీయ మీడియా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దశాబ్దానికి పైగా చైనా రాజకీయాలను శాసిస్తున్న జిన్‌పింగ్, తన పాలనా పగ్గాలను నెమ్మదిగా కమ్యూనిస్టు పార్టీలోని కీలక విభాగాలకు బదిలీ చేస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో జిన్‌పింగ్ పలు కీలక అంతర్జాతీయ సమావేశాలకు, దేశీయ అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉండటం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సుకు ఆయన గైర్హాజరయ్యారు. గత 12 ఏళ్లలో ఆయన బ్రిక్స్ సమావేశానికి హాజరుకాకపోవడం ఇదే మొదటిసారి. చైనాలో జిన్‌పింగ్ తనదైన ముద్ర వేశారు. ఓ నియంతగా పేరు తెచ్చుకున్నారు.

అదే సమయంలో చైనాను అగ్రస్థానంలో నిలిపేందుకు అనేక సంస్కరణలు చేపట్టారు. షీ జిన్‌పింగ్ 2012లో చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి ఆయన తన అధికారాన్ని పటిష్టం చేసుకోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. తన పాలన ప్రారంభంలోనే అగ్రశ్రేణి నాయకుల నుంచి చిన్న ఉద్యోగుల వరకు అందరినీ లక్ష్యంగా చేసుకున్నారు. భారీ ఎత్తున అవినీతి వ్యతిరేక ప్రచారాన్ని ప్రారంభించారు. ఇది పార్టీలో తన ప్రత్యర్థులను తొలగించి, తన పట్టు నిలుపుకునేందుకు సహాయపడింది. జిన్‌పింగ్ తనకు అనుకూలంగా 2018లో రాజ్యాంగాన్ని సైతం సవరించారు. అధ్యక్ష పదవికి ఉన్న రెండుపదవీకాలాల పరిమితిని తొలగించారు. ఇది ఆయనకు జీవితకాల అధ్యక్షుడిగా ఉండే అవకాశాన్ని కల్పించింది. ఈ చర్య ద్వారా ఆయన అధికారాన్ని తన గుప్పిట్లో శాశ్వతంగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అర్థమైంది. అందుకే ఆయన ఓ నియంతలా పేరు తెచ్చుకున్నారు. చైనా చరిత్రలో మావో జెడాంగ్ తర్వాత అత్యంత శక్తివంతమైన నాయకుడిగా మారారు.

శాశ్వత అధ్యక్షుడిగా ఉండేందుకు జిన్‌పింగ్ రాజ్యాంగ నిబంధనలను మార్చుకున్నప్పటికీ, ఇప్పుడు ఆయన అధికారాన్ని వదులుకునేందుకు సిద్ధమయ్యారనే వార్తలు ఆసక్తి రేపుతున్నాయి. అయితే దీని వెనుక అనేక కారణాలు ఉన్నాయి. ఆయన తీసుకున్న పలు నిర్ణయాలు చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ప్రస్తుతం చైనా ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. నిర్మాణ రంగం సంక్షోభంలో ఉంది. యువతకు ఉద్యోగాలు లేవు. ప్రభుత్వ అప్పులు పెరిగిపోతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతలు ఆర్థిక వృద్ధిపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఆర్థిక సవాళ్లకు సమర్థవంతమైన పరిష్కారాలు కనుగొనడంలో జిన్‌పింగ్ విఫలమయ్యారనే విమర్శలు పార్టీలోనే పెరుగుతున్నాయి. జిన్‌పింగ్ అధికారాన్నంతటినీ కేంద్రీకృతం చేశారు. తన గుప్పిట్లో ఉంచుకున్నారు. ఇది పార్టీలో అసమ్మతి రాజేసింది. మాజీ నాయకులు, సీనియర్ పార్టీ సభ్యులు జిన్‌పింగ్ నిర్ణయాలపై అసంతృప్తితో ఉన్నారని చెబుతున్నారు. పార్టీలోని వివిధ వర్గాల నుంచి తీవ్ర ఒత్తిడి రావడం వల్లే, జిన్‌పింగ్ తలొగ్గి ఉండొచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. చైనాలో అధికార మార్పిడి ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామ్య దేశాల్లో జరిగే సాధారణ ఎన్నికల పక్రియకు పూర్తి విరుద్ధంగా ఉంటుంది. అన్ని ప్రభుత్వ సంస్థలు, సైన్యం, న్యాయవ్యవస్థ, మీడియా... ఇలా అన్నీ పార్టీ నియంత్రణలోనే పనిచేస్తాయి. పార్టీ నాయకుల ఎంపిక, పదవీ విరమణ వంటి నిర్ణయాలు పార్టీలోని అత్యున్నత స్థాయి కమిటీలైన పొలిట్‌బ్యూరో, దాని స్టాండింగ్ కమిటీలే తీసుకుంటాయి. ఒకవేళ జిన్‌పింగ్ వైదొలిగితే ఆయన స్థానంలో ఎవరు బాధ్యతలు తీసుకుంటారనేదానిపై స్పష్టత లేదు. జిన్‌పింగ్ వారసుడిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నవాళ్లలో ప్రస్తుత చైనా ప్రధాని లీ కియాంగ్ ముందున్నారు. జిన్‌పింగ్‌కు అత్యంత సన్నిహితుడు, నమ్మకస్తుడు. లీ కియాంగ్ తో పాటు డింగ్ జుయెజియాంగ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. చైనాలో అధికార మార్పిడి పక్రియ చాలా రహస్యంగా సాగుతుంది. ఒకవేళ జిన్‌పింగ్ అధికారం నుంచి తప్పుకుంటే, అది చైనా రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది.

# రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్నుముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు.ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15వందల లోకోమోటివ్‌లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టుబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.

# ఇందిరమ్మ ఇళ్లలో ఎంపి కోటా పెట్టాలి

**సీఎం రేవంత్‌కు రఘునందన్ లేఖ**

**హైదరాబాద్,జూలై10(వార్త వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇళ్లలో ఎంపిలకు వాటా ఇవ్వాలని కోరుతూ..తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు బహిరంగ లేఖ రాశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎంపీలకు కూడా 40 శాతం కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల మాదిరిగానే ఎంపీలు కూడా ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులే అని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా 17 మంది ఎంపీలకూ అవకాశం కల్పించాలని కోరారు. లబ్ధిదారుల ఎంపికలో సహేతుకత పెరగడానికి ఇది దోహదపడుతుందన్నారు.

పేద ప్రజలకు మరింత న్యాయం జరగడం కోసమే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు కూడా ఇందులో వినియోగిస్తున్నట్లు వివరించారు. గతంలో ఎంపీగా పనిచేసిన సీఎం రేవంత్ వెంటనే నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్లు రఘునందన్‌రావు లేఖలో పేర్కొన్నారు.

# హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల గోల్‌మాల్

(మొదటి పేజీ తరువాయి)

జరిగినట్లు సీఐడీ గుర్తించింది. ప్లేయర్స్ ఎంపికలో అవినీతి చేసినట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. హెచ్‌సీఏ సభ్యులు ప్లేయర్స్ తల్లిదండ్రులు నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. హెచ్‌సీఏలో చెక్ పవర్‌ను దుర్వినియోగం చేసినట్లు - తేలింది. బీసీసీఐ ద్వారా వచ్చిన నిధుల్లో గోల్‌మాల్ జరిగిందని సీఐడీ పేర్కొంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావును తెలంగాణ సీఐడీ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2025 సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో టికెట్ల వివాదం నేపథ్యంలో చేపట్టిన దర్యాప్తులో ఆర్థిక అక్రమాలు వెలుగుచూడటంతో.. జగన్‌మోహన్‌ని సీఐడీ అదుపులోకి తీసుకుంది. జగన్ మోహన్‌తోపాటు హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ యాదవ్, ఆయన భార్య కవితలను సీఐడీ అరెస్ట్ చేసి విచారించింది.

ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎస్ఆర్‌హెచ్ నుంచి కాంప్లె మెంట్రీ పాస్‌లను సైతం బ్లాక్‌లో అమ్ముకొని నిందితులు సొమ్ము చేసుకున్నారు. క్రీడాకారుల కోసం ఉపయోగించాల్సిన కాంప్లె మెంటరీ పాస్‌లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని తేలింది. ఎస్ఆర్‌హెచ్‌పై జగన్మోహన్ రావు వేధింపుల వ్యవహారంలో యాజమాన్యం స్టేట్‌మెంట్‌ను సీఐడీ రికార్డ్ చేసింది. ఐపీఎల్ 2025 టికెట్ల కోసం జగన్‌మోహన్ రావు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

ఎస్ఆర్‌హెచ్,హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొనడంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేయాలని సీఐడీని ప్రభుత్వం ఆదేశించింది. ఎస్ఆర్‌హెచ్, టీసీఏ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సీఐడీ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. ఆర్థిక అక్రమాలు, పత్రాల ఫోర్జరీ, బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులు, నిధుల మళ్లింపు విడుదల వంటి ప్రాథమిక ఆధారాలు సీఐడీ సేకరించింది. నివేదిక ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసి జగన్‌మోహన్ రావును అరెస్ట్ చేసింది.

# కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో ఐదుగురు మృతి

(మొదటి పేజీ తరువాయి)

కాంపౌండ్‌లలో సేకరించిన కల్లులో కెమికల్స్ ఉన్నట్లు గుర్తించారు.

రసాయనాలు కలిపిన కల్లు వల్లే అస్వస్థతకు గురైనట్లు అధికారులు నిర్ధరించారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే ఏడుగురిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు.

హైదరాబాద్‌లో కల్తీ కల్లు బారిన పడి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలన్నారు.

**కల్తీకల్లుకు ఆరుగురు బలవ్వడం దారుణం : కేటిఆర్**

ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన చికిత్స అందించాలని కోరుతున్నట్లు కెటిఆర్ తెలిపారు. కుటుంబం కోసం కాయాకష్టం చేసే కష్టజీవులు కల్తీ కల్లు బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. ఇంతమంది చనిపోతే ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

# ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసన మండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్థవంతమైన చర్చలు జరిగే విధంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్యేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభకు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసనసభ,శాసనమండలి సమావేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్రనే కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న రోజుల్లో శాసన సభ,శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయి కావున కొన్ని చేంజెస్ కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడియా కమిటీ సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ...

శాసనసభ, శాసన మండలి వ్యవహారాలలో మీడియాకు బాధ్యతను కల్పించడానికి, మరింత పాత్రను పోషించడానికే మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విధంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సమావేశాల సందర్భంగా కవరేజ్ చేసే మీడియా ప్రతినిధులందరికి పాస్‌లు అందే విధంగా సూచనలను అందిస్తామని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు అవసరమయ్యే సౌకర్యాలపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సూచనలను చేస్తామని తెలిపారు.

# అటవీ సంపదను పునరుద్ధరణకు చర్యలు

**ప్రతి ఒక్కరూ కనీసం 20 మొక్కలు నాటాలి**

**అప్పడే లక్ష్యం చేరుకోగలం**

**ఆదిలాబాద్,జూలై10(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అధికారులు తెలిపారు. కేవలం ప్రభుత్వం ద్వారానే ఇది విజయవంతం కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని అటవీ అధికారులు అన్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. ఆదిలాబాద్ జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసే లా చూస్తోంది. ఈసారి వర్షాలు అంచనాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్క ల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతులైన ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములైతే సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. టేకు మొక్కలతో



పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి. మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మా త్రం అలాంటివి పునరావృతం కాకుండా పటిష్టవంతమైన చర్యలు తీసుకుంటున్నారు. నాటిన మొక్కలను బతికించుకునేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారించింది. వానలు సంవృద్ధిగా కురిసే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో నాటిన మొక్కలకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. వాతావరణంలో అసమానతలు తొలగించేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని అటవీ అధికారులు తెలిపారు. పర్యావరన హితం కోసం మొక్కలు నాటడడంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. వర్షాలు సకాలంలో రావాలన్నా ప్రజలంతా మొక్కల పెపంపకంలో భాగస్వాములు కావాలన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్పథంతో చూడకుండా సమాజానికి ఏదైనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ వారికి అటవీ శాఖ వారు మొక్కలు నాటడం చేపడుతారని తెలిపారు. నేషనల్ హైవే వెంబడి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరుగుతుందని తెలిపారు.

# సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్ రావు

(మొదటి పేజీ తరువాయి)

కస్టోడియల్ విచారణ చేస్తే కీలకమైన విషయాలు వెలుగు చూస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ప్రభాకర్ రావును ఆగస్టు ఐదు వరకు అరెస్టు చేయవద్దంటూ సుప్రీంకోర్టు ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఇప్పటివరకు సిట్ అధికారులను ప్రభాకర్ రావు తప్పుదోవ పట్టించే విధంగానే సమాధానాలు చెబుతూ వచ్చారు. తనకేమీ సంబంధం లేదని, తన పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలనే అమలు చేశానని, వ్యక్తిగతంగా ఫోన్ ట్యాపింగ్ చేయలేదని మొత్తంగా ఎవరికీ ఉత్తర్వులు ఇవ్వలేదంటూ చెప్పుకొచ్చారు. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం.. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఇదంతా చేశామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో...సిట్ అధికారులకు ఆయన డిఫెన్సివ్ మోడ్‌లోనే సమాధానాలు చెబుతూ వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీం ఇచ్చిన మినహాయింపులను రద్దు చేస్తే ఎస్ఐబీ మాజీ చీఫ్‌ను కస్టోడియల్ విచారణకు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ మేరకు ప్రభాకర్ రావుకు ఇచ్చిన మినహాయింపులు రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు.

# పురోగతిలో అమెరికాతో వాణిజ్య చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

కూడా భారతదేశంలో చాలా సెంటిమెంట్. ఈ నేపథ్యంలోనే ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు సందిగ్ధంలో పడ్డాయి. తాజాగా ఇదే అంశంపై గురువారం రాజేష్ అగర్వాల్ స్పందించారు. ఎగుమతి లాజిస్టిక్స్‌పై జరిగిన కార్యక్రమంలో అగర్వాల్ వాణిజ్య ఒప్పందాలపై మాట్లాడారు. అమెరికాభారత్ మధ్య వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి భారతదేశం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ ఒప్పందం యొక్క మొదటి దశను సెప్టెంబర్‌అక్టోబర్ నాటికి ముగించడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భారతదేశం ఇప్పటి వరకు 26 దేశాలతో 14కి పైగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు అమలు చేసిందని అగర్వాల్ అన్నారు. ప్రస్తుతం ప్రధాన మార్కెట్లతో అనుసంధానం అవుతున్నామని.. ఇప్పటికే యూకేతో ఒక ఒప్పందాన్ని ముగించినట్లు పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌తో కూడా చర్చల దశలో ఉన్నట్లు తెలిపారు. ఇక భారతదేశం.. చిలీ, పెరూ వంటి లాటిన్ అమెరికన్ దేశాలతో కూడా వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నట్లు చెప్పుకొచ్చారు. ఆస్ట్రేలియా, యూఏఇలతో వాణిజ్య ఒప్పందాలు ఉన్నాయని.. న్యూజిలాండ్‌తో కూడా చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో పెద్ద ఎత్తున ఒప్పందాలు చేసుకోబోతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 2న ట్రంప్.. ఆయా దేశాలపై సుంకాలు విధించారు. అయితే ఆయా దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవ్వడంతో ఈ నిర్ణయాన్ని మూడు నెలల పాటు తాత్కాలికంగా వాయిదా వేశారు. అయితే ఆ డెడ్‌లైన్ మొన్న జూలై 9తో ముగిసింది. ఈ మేరకు ఆయా దేశాలను హెచ్చరిస్తూ లేఖలు కూడా రాశారు. ఇక రెండు మిత్ర దేశాలకు ఇప్పటికే సుంకాలు విధించారు. మిగతా దేశాలకు ఆగస్టు 1 వరకు గడువు విధించారు. ఈలోపు అమెరికాతో ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం అమెరితో యూకే, వియత్నాం మాత్రమే ఒప్పందాలు చేసుకున్నాయి. చైనా మాత్రం పరస్పరం తాత్కాలింగా తగ్గించుకోవాలని నిర్ణయం తీసుకున్నాయి.

# శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

(మొదటి పేజీ తరువాయి)

నారాయణపురం డ్యాం నుంచి జూరాల ప్రాజెక్టుకు ఒక లక్ష పదివేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నడంతో 12 గేట్ల ఎత్తి శ్రీశైలం వైపుకు వెళుతున్నారు. జూరాలలో ఎగువ దిగువ విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి అనంతరం మరో 29వేల కేశకులను వదులుతున్నారు. సుంకేసుల బ్యారేజ్ కి ఎక్కువ తుంగభద్ర నది నుంచి 55 వేల క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో వస్తుంది. దీంతో ప్రాజెక్ట్ అధికారులు 13 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలం వైపుకు 52 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుపై ఆధారపడిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 1600 కి శక్తుల నీరు ఎత్తిపోస్తుండగా... రాయలసీమకు పోతిరెడ్డిపాడు ద్వారా 20వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంలో 215 టీఎంసీలకు గాను ప్రస్తుతం 202 టిఎంసిల మేర నీరు నిలువ ఉంది. అడుగులలో 885 అడుగులకు గాను 882.70 అడుగులలో నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులో ఇంతే స్థాయిలో నీటిని నిలువ ఉంచుతూ శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు- ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహానికి అనుగుణంగా గేట్లు- తెరుస్తూ మూస్తూ వస్తున్నారు. గురువారం మూడు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. మరో వారం రోజుల పాటు ఇదే మోతాదులో కృష్ణా బేసిన్ కు వరద కొనసాగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ ప్రకంపనలు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్‌సీఆర్ సహా పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హరియాణాలోని ఝుజ్జర్‌కు ఈశాన్యాన 3 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు జాతీయ భూకంప కేంద్రం వెల్లడించింది. ఈ ప్రాంతం పశ్చిమ దిల్లీకి కేవలం 51 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో దేశ రాజధానిలో ప్రకంపనలు భారీగానే చోటుచేసుకున్నాయి. రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లోనూ భూమి కంపించింది. గతంతో పోలిస్తే ఈసారి ప్రకంపనల తీవ్రత కాస్త ఎక్కువగానే ఉన్నట్లు తెలుస్తోంది. భూమి కంపించడంతో అనేక చోట్ల ప్రజలు, కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించ లేదని అధికారులు తెలిపారు. మరోవైపు, దిల్లీలో బుధవారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు ఇప్పుడు ప్రకంపనలు చోటు చేసుకోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అటు ఎన్డీఆర్ఎఫ్ దీనిపై అడ్వైజరీ జారీ చేసింది. ప్రజలు ఆందోళనకు గురికావొద్దని, ఇలాంటి సమయాల్లో లిఫ్ట్‌కు బదులుగా మెట్లు దిగి కిందకు రావాలని సూచించింది.

# బ్రిడ్జి దుర్ఘటనలో 15కు పెరిగిన మృతుల సంఖ్య

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు. 'బ్రిడ్జి కూలిన ఘటనలో మరణించిన వారి సంఖ్య 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. వారి కోసం సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయని తెలిపారు. 900 మీటర్ల పొడవున్న ఈ వంతెనలోని రెండు పిల్లర్ల మధ్య ఉన్న స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలి నీటిలో పడిపోయింది. దీంతో ఆ స్లాబ్ మీద ఉన్న రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు, ఓ ఆటోరిక్షా, మరో బైక్ నీటిలో పడిపోయినట్లు పేర్కొన్నారు. అప్పుడే స్లాబ్ చివరివరకూ వచ్చిన ఓ పెద్ద ట్యాంకర్ ప్రమాదకరంగా వేలాడిందని, మరో వాహనం కూడా ఇలాగే నిలిచిపోయిందని తెలిపారు. సెంట్రల్ గుజరాత్, సౌరాష్ట్రను గంభీర వంతెన కలుపుతుంది. తాజా ఘటనతో ఇరు ప్రాంతాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదిలావుంటే వడోదరలో గంభీర బ్రిడ్జి కూలిపోయిన ఘటనపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ఈ దుర్ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారన్న ప్రియాంక గాంధీ.. భారీ బ్రిడ్జి కూలడంపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద ప్రాంతంలో రెండవ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, అదే సమయంలో దర్యాప్తు కూడా జరగాలని ప్రియాంక గాంధీ అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఈ అంశంపై స్పందించారు. కేంద్రంలోని బిజెపి నాయకత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గుజరాత్ వంతెన కూలిపోవడం, అహ్మదాబాద్ విమాన ప్రమాదం వంటి ఇటీవలి విషాదాలు నాయకత్వ సంక్షోభం, అవినీతి, అసమర్థత ఫలితంగా జరిగాయని ఆరోపించారు.

# గురుగ్రామ్‌లో కుంభవృష్టి

**రహదారులు జలమయం..ఇంటికే పరిమితమైన జనం**

**న్యూఢిల్లీ,జూలై10(వార్త వేదిక సూర్య):** భారీ వర్షాలతో గురుగ్రామ్ జలమయం అయింది. పలు ప్రాంతాలలో మోకాలి లోతు నీళ్లు నిలిచాయి. దీనితో వేలాది మంది ఇళ్లకు పరిమితం కావల్సి వచ్చింది. గురువారం గురుగ్రామ్‌లో అధికారులు జాగ్రత్త చర్యలకు సూచనలు వెలువరించారు. కార్పొరేట్ ఆఫీసులు, ప్రైవేటు సంస్థల ఉద్యోగులు ఇంటి నుంచే పనికి దిగారు. ఈ ఆకాశహార్మాల నగరంలో అనేక చోట్ల నీరు నిలిచిపోయింది. ట్రాఫిక్ ఆగింది. నగరపు దక్షిణ ప్రాంతపు రహదారిపై బీరు సీసాలతో వెళ్లుతున్న ట్రక్కు గుంతలు పడ్డ రోడ్డులో కూరుకుపోయింది. దీనితో బీరు బాటిల్స్‌ను రక్షించుకునేందుకు డ్రైవర్ ప్రయత్నించాల్సి వచ్చింది. ఘటనలో ఎవరూ గాయపడలేదు. ప్రాంతానికి చేరుకున్న క్రేన్ సాయంతో అతి కష్టం మీద ట్రక్కును పైకి లాగారు. పలు స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాయి. బుధవారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో వర్షం ఆరంభం అయింది. రాత్రింతా పడుతూనే ఉంది. 12 గంటల వ్యవధిలో నగరంలో 133 మిమిల వర్షపాతం రికార్డు అయిందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రాంతానికి ఐఎండి ఆరంజ్ అలర్ట్ వెలువరించింది. ఇక్కడి జాతీయ రహదారులలో ఆరు ఏడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ఆదర్శ కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**- ప్రజల సౌకర్యం కోసం నాణ్యమైన రోడ్లు నిర్మించాలి: తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలర్‌దేవ్‌పల్లి, జులై 10(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఏపీసీఓ కాలనీలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్ల పనులను గురువారం డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న బోనాల పండుగ నాటికి ఈ రోడ్ల పనులు పూర్తి చేయాలని అధికారులతో కలిసి సూచనలు చేశారు. అదే విధంగా, బోనాల పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకుని దేవాలయాల పరిసరాల్లో అవసరమైన చోట ప్యాచ్‌వర్క్ మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జీహెచ్‌ఎంసీ ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, బుచ్చిరెడ్డి, ఎల్వీ రెడ్డి, సురేష్, నరేష్ యాదవ్, మన్మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సతీష్, శంకర్ నారాయణ, శాంతమ్మ, పారిజాతం, లక్ష్మి మరియు ఎస్ఎఫ్ఐ జాషువా తదితరులు పాల్గొన్నారు.

## గురుపూర్ణిమ శుభాకాంక్షలు

**- కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల**

**సికింద్రాబాద్, జులై 10(వార్త వేదిక సూర్య):** గురుపూర్ణిమ సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల సీతఫలమండి లోని దత్తాత్రేయ ఆలయం,మరియు పద్మారావు నగర్ లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెను ఆశీర్వదించారు ఆమె మాట్లాడుతూ తెలుగు నేలపై గురుపూర్ణిమ వేడుకలు ఆధ్యాత్మికతతో నిండి, శ్రద్ధాభక్తులతో నిండిపోయిన రోజు కావడమే కాదు.. విద్యకు, వినయానికి, జీవితానికి మార్గం చూపే గురువుల పట్ల కృతజ్ఞత చెప్పే మంచిరోజని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు కరాటే రాజు, అశ్విన్, పద్మ, అర్చన తదితరులు పాల్గొన్నారు



### కీసర బాలికల వసతి గృహాన్నీ సందర్శించిన తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత

**సికింద్రాబాద్, జులై 10(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత గురువారం మెడ్చల్ జిల్లా కీసరలోని ఉన్న మహాత్మా జ్యోతిబాఫూలే బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె హాస్టల్లో శుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతపై నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆమె విద్యార్థులు, అధ్యాపకులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. సరిత మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణకు కమిషన్ కట్టుబడి ఉందని, విద్యార్థులు ఏ విషయంలోనైనా నైరాస్యం చెందకుండా ముందుకు రావాలని ఆకాంక్షించారు.



### శాస్త్రిపురం సెక్షన్‌లో ఎస్.ఈ. శ్రీ రామ్‌మోహన్ తనిఖీ

**వినియోగదారుల ఫిర్యాదులపై స్పందన - సిబ్బందికి మార్గదర్శకాలు**

**మైలర్‌దేవ్‌పల్లి, జులై 10(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ విద్యుత్ సరఫరాపై ఎస్.ఈ (ఓపీ) తనిఖీ రాజేంద్రనగర్ రామ్ మోహన్ శాస్త్రిపురం సెక్షన్ పరిధిలోని కింగ్స్ కాలనీ మరియు శాస్త్రిపురం ప్రాంతాలను గురువారం మధ్యాహ్నం ఎస్.ఈ (ఓపీ) పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా ఆయన స్థానిక విద్యుత్ సిబ్బంది మరియు వినియోగదారులతో నేరుగా మాట్లాడారు. వినియోగదారుల నుండి వస్తున్న ఫిర్యాదులు, విద్యుత్ సరఫరా స్థితి, లోడ్ సమస్యలు వంటి అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, స్థానిక అధికారులకు తగిన సూచనలు చేస్తూ, వినియోగదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని, సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతర సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డీఈ (ఓపీ) పి. రత్నాకర్ రావు, గగన్ పహాడ్ ఏడీఈ ఈశ్వర్ ప్రసాద్, శాస్త్రిపురం ఏఈ సుధాకర్ రాజు, మరియు ఇతర ఏఈలు పాల్గొన్నారు. శాస్త్రిపురం ప్రాంత ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు విద్యుత్ శాఖ కృషి చేస్తుందని అధికారులు హామీ ఇచ్చారు.



# గోదావరిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలి

**- ట్రాక్టర్లపై ఆధారపడి జీవిస్తున్న వాళ్లకి ఉపాధి కల్పించాలి**

**- ప్రజలకు నాణ్యమైన ఇసుక అందించాలి**

**- సిపిఎం నాయకుల డిమాండ్**

**చెన్నూరు, జులై 10(వార్త వేదిక సూర్య):** గత 5 రోజులుగా ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్స్ కార్మికులు గోదావరిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలంటూ నిర్వహిస్తున్న సమ్మెకు సిపిఎం పార్టీ నాయకులు మద్దతుగా నిలిచారు. బతుకమ్మ వాగులో మాత్రమే నిర్వహిస్తున్న ఇసుక క్వారీలో ప్రస్తుతం మట్టి మరియు నల్లటి దుమ్ముతో ఉండడం మూలంగా ఇల్లు నిర్మాణంలో నాణ్యత లేదని ప్రజలు ఇసుకను తీసుకోవడం లేదని తద్వారా ట్రాక్టర్లను నడిపిస్తూ పొట్ట నింపుకుంటున్న ట్రాక్టర్ యజమానులకు, కూలీలకు పనికి తగ్గ ప్రతిఫలం అందడం లేదని దీనివల్ల బ్యాంకుల్లో అప్పులు తీసుకొని ట్రాక్టర్లు తెచ్చుకుని, స్వయం ఉపాధి పై ఆధారపడి జీవిస్తున్న టాక్టర్ యజమానులు, కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని, ట్రాక్టర్ల పై సుమారు 400 కుటుంబాలు ఆధారపడి జీవిస్తుండగా ఈ ఉపాధి పోవడం మూలంగా వీరు రోడ్డున పడాల్సి వస్తుందని, గోదావరి నదిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపాధితో పాటు తక్కువ ధరకే నాణ్యమైన ఇసుక అందుతుందని, పట్టణ కేంద్రంలో అధికారులు ఏర్పాటు చేస్తున్న సాండ్ బజారు మూలంగా ప్రజలపై ఒక్కొక్క ట్రాక్టర్ కు వెయ్యి రూపాయల నుంచి రెండు వేల రూపాయలు అదనపు భారం పడుతుందని, ప్రజలపైన భారం పడకుండా టాక్టర్లపై ఆధారపడి జీవిస్తున్న వారి ఉపాధి పోకుండా చూడాల్సిన భాధ్యత పాలకవర్గం, అధికారయంత్రాంగంపై ఉన్నదని, ఇప్పటికైనా ట్రాక్టర్ యూనియన్ నాయకులు, డ్రైవర్లు, కూలీలు చేస్తున్న న్యాయమైన సమ్మెను గౌరవించి చెన్నూరు గోదావరి లోని ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఏరియా కార్యదర్శి బోడెంకి చందు, ఏరియా కమిటీ సభ్యుడు కావిరి రవి, నాగజ్యోతి, బోండ్ల సరిత, సిడం సమ్మక్క, బోయరె రమాదేవి, టాక్టర్ యజమానులు, డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.



### మున్సిపల్ కార్మికులకు ప్రమాదం జరిగితే

# పూర్తి బాధ్యత అధికారులదే..

**- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రత్నం**

**మైలర్‌దేవ్‌పల్లి, జులై 10(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్, జీహెచ్ఎంసీ పరిధి మున్సిపల్ కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులదేనని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిమాండ్ చేసింది. గురువారం, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రత్నం, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డితో కలిసి జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ (శానిటేషన్) సి.ఎన్. రఘు ప్రసాద్ కి వినతి పత్రం సమర్పించారు. జాతీయ రహదారుల మధ్యలో ఉన్న డివైడర్ల వద్ద పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నారని, దీనివల్ల కార్మికులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని యూనియన్ నొక్కి చెప్పింది. వేగంగా వస్తున్న వాహనాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఎలాంటి భద్రతా చర్యలు పాటించకుండా కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారు ఆరోపించారు. కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే, మున్సిపల్ అధికారులే పూర్తి బాధ్యత వహించాలని యూనియన్ స్పష్టం చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు మంజూరైన 15 క్యాజువల్ లీవులను అమలు చేయాలని కూడా ఏఐటీయూసీ కోరింది. కార్మికులు క్యాజువల్ లీవులు పొందేందుకు వీలుగా ఫేస్ స్కానింగ్ యాప్‌లో ఆప్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. యూనియన్ లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని అదనపు కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి కూడా పాల్గొన్నారు.



## తండ్రి తర్వాత అత్యంత గౌరవనీయ స్థానం గురువుకే దక్కుతుంది

**మైలర్‌దేవ్‌పల్లి, జులై 10(వార్త వేదిక సూర్య):** భారతీయ సనాతన ధర్మంలో తల్లి, తండ్రి తర్వాత అత్యంత గౌరవనీయ స్థానం గురువుకే దక్కుతుంది. తల్లిదండ్రుల వద్ద మనం కొన్ని విషయాలే నేర్చుకుంటాం.. కానీ, గురువుల వద్ద నుంచి అనేక విషయాలను నేర్చుకుంటాం. అందుకే గురువును.. 'గురు బ్రహ్మ.. గురు విష్ణు.. గురు దేవో మహేశ్వరః, గురు సాక్షాత్ పర బ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః' అని గణేష్ నగర్ స్థానిక నాయకులు కొనియాడుతారు.

గురు పూర్ణిమ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో గణేష్ నగర్ స్థానిక నాయకులు పులిజాల వివేకానంద, బాస శ్రీనివాస్, బొల్లి గట్టయ్య, గోవింద్ కలిసి ప్రధాన ఉపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు మాణిక్యం, వి.జె. లక్ష్మి బాయ్, టీ. మద్దిలేట్టే, ఎస్. విజయలక్ష్మి, డి. జ్యోష్న, బి. శిరీష లను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ... గురు పూర్ణిమ అనే పవిత్ర రోజున విద్యను పంచే ఉపాధ్యాయులను గుర్తించి ఇలా గౌరవించడం చాలా ఆనందంగా ఉంది. విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలకు ఇలాంటి గుర్తింపు మరింత ప్రోత్సాహాన్నిస్తుంది. ఈ సత్కారం పట్ల మా తరఫున గణేష్ నగర్ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.

అదే విధంగా గణేష్ నగర్ మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుల బృందంకు సన్మానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ఇలాంటి గుర్తింపు మాకు ఎంతో ఉత్సాహాన్నిస్తుంది. గురుపూర్ణిమను పురస్కరించుకుని విద్యారంగంలో చేస్తున్న మా కృషికి గౌరవం లభించడం ఎంతో ఆనందంగా ఉంది. విద్యార్థులకు మంచి విలువలు, నైతికత, భవిష్యత్తు సిద్ధం చేయడంలో మా వంతు కృషిని కొనసాగిస్తాం. ఈ గౌరవం మరింత బాధ్యతగా భావిస్తున్నాం అని చెప్పారు.









# ప్రతి మహిళా సంఘానికి రుణ ప్రోత్సాహం : డీసీ రవికుమార్

**మహిళా సాధికారత, ఆరోగ్యం, విద్యపై అవగాహన సదస్సు నిర్వహించిన శివరాంపల్లి సమైక్య**

**మైలర్‌దేవ్‌పల్లి, జులై 10(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శివరాంపల్లి సమైక్య వన్ ఆధ్వర్యంలో మహిళా సంఘాలపై అవగాహన సమావేశం సమాఖ్య అధ్యక్షులు సునీత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఆర్.పి. మంజుల ప్రార్థనా గీతంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా డీసీ రవికుమార్, డిపిఓ స్వాతి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ 15 నుంచి 65 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు మహిళా సంఘాల్లో చేరే అర్హత కలిగినవారని తెలిపారు. సంఘాల సభ్యులందరూ తమ పేర్లు మరియు వారు ప్రతినిధించే సంఘాల వివరాలు పరిచయం చేసుకున్నారు. మహిళా సంఘాల ఏర్పాటుకు డోర్ టు డోర్ సర్వే చేపట్టినట్లు తెలియజేశారు. ప్రతి మహిళా సంఘానికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించేందుకు ప్రోత్సాహం అంది స్తున్నామని తెలిపారు. సంఘాల్లో సభ్యులుగా ఉన్నవారికి ప్రమాద బీమా, లోన్ బీమా వంటి ప్రభుత్వ ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. చదువును మధ్యలో మానేసిన మహిళలు లేదా ఎస్సెస్సీ పరీక్షల్లో విఫలమైనవారు టాస్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) ద్వారా పరీక్షలు రాయవచ్చని సూచించారు. అలాగే, చదువు రాని మహిళలకు ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ప్రాథమిక సామర్థ్యాలు (జీవన నైపుణ్యాలు) అందించనున్నట్లు తెలిపారు.వర్షాకాలంలో ప్రబలే డెంగ్యూ మరియు ఇతర సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు "డ్రై డే – ఫ్రైడే" కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.అధ్యక్షురాలు సునీత, ఆర్.పి. మంజుల, జిహెచ్ఎంసీ శానిటేషన్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



## ఫణిగిరి కాలనీలో గురుపౌర్ణమి వేడుకలు

**ఎల్ బి నగర్, జులై 10(వార్త వేదిక సూర్య):** గురుపౌర్ణమి సందర్భంగా చైతన్యపురి డివిజన్ లోని ఫణిగిరి కాలనీలో గల సాయిబాబా ఆలయంలో భక్తులు విశేషంగా తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి బాబాను దర్శించుకున్నారు. బి ఆర్ ఎస్ నాయకుడు సొంటి చంద్రశేఖర్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తోట మహేష్ యాదవ్, కనకదుర్గగుడి డైరెక్టర్ కృష్ణ, సుధాకర్, స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు నవీన్, చింటు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



**ఎల్ బి నగర్ జులై 10(వార్త వేదిక సూర్య)**
గురుపౌర్ణమి సందర్భంగా దిల్ సుఖ్ నగర్ లోని సాయిబాబా మందిరంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి సాయిబాబాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ఆగస్టు 20,21,22న రామన్నపేటలో జిల్లా జానపద సాంస్కృతి ఉత్సవాలు

## ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ

**రామన్నపేట, జులై 10 (వార్తా వేదిక సూర్య):** ప్రజా కళలు ప్రజల పక్షాన నిలిచే పోరాటా ఆయుధాలని నవ తెలంగాణ సంపాదకులు రాంపల్లి రమేష్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహ అన్నారు. గురువారం రామన్నపేట మండల కేంద్రంలో ఆగస్టు 20,21,22 తేదీల్లో నిర్వహించబోయే ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి జానపద సాంస్కృతి ఉత్సవాల ఆహ్వానసంఘం సన్నాహక సమావేశంకు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ దశాబ్దాల ప్రజా చైతన్య ప్రవాహం ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో గ్రామీణ కళలను తట్టి లేపే విధంగా జానపద సాంస్కృతిక ఉత్సవాలు రామన్నపేట కేంద్రంలో నిర్వహించడం శుభపరిణామం అని, ఈ సంస్కృతికోత్సవా లకు జిల్లా వ్యాప్తంగా ఉన్న జానపద వృత్తి కళాకారులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.మన దశాబ్దాల స్వాతంత్ర్యం ఇక్కడి శతాబ్దాల సంకుచితత్వాన్ని జయించలేక పోయిందని అందుకే ఈ దేశం డబ్బుతో పాటు కులం,మతం, ప్రాంతం లింగరూపాల్లో దోపిడి ఇంకా రాజకీయ అధిపత్యం చెలాయిస్తున్నది. దీని నుంచి కల కూడా బయటపడలేకపోవడం మన చైతన్యానికి అవరోధం ఇక్కడ, చైతన్యం అంటే మనిషిని అభ్యుదయానికి నడిపించేది ఇప్పుడు కలబందీగా మారి తన చైతన్యాన్ని కోల్పోతుంది అన్నారు. పెట్టుబడి కనుసన్నల్లో దాని వికార భావాలను ప్రజలపై రుద్దుతుంది అశ్లీలన్నీ,




హింసని అవాంఛనీయ ఉద్రేకాన్ని ప్రబోధిస్తుంది సరుకుగా మారి మార్కెట్లో వినియోగ వస్తువుగా విజృంభిస్తుంది. సరుకు మారడానికే ఉపయోగపడుతుంది తప్ప మార్పుకు దోహదపడదు ఇక్కడ మార్పు అంటే అసంఖ్యాకులు అయిన శ్రామిక ప్రజల జీవితాన్ని ఉన్నతీకరించేది. స్వేచ్ఛగా ప్రజల పక్షం వహించి కల మాత్రమే సజీవమైన సజీవ లక్షణాన్ని కలిగి ఉంటుంది అది మాత్రమే ప్రవాహంపై జన హృదయాలను పరవశింప చేస్తుంది. చైతన్యమై పరవళ్ళు తొక్కుతుంది ఆ ప్రవాహాన్ని నిర్విరామంగా కొనసాగిస్తూ చైతన్య ప్రజాపరం చేస్తున్న ప్రజానాట్యమండలి ఆ కర్తవ్యానికి పురంకితమవుతూ రామన్నపేటలో జానపద సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తుందని అన్నారు. అనంతరం జానపద సంస్కృతికోత్సవాల ఆహ్వానసంఘం కమిటీని ఎన్నుకున్నారు.

గౌరవ అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, అధ్యక్షులుగా కూరేళ్ళ నరసింహచారి,గౌరవ సలహాదారులుగా మేక అశోక్ రెడ్డి,కార్యదర్శిగా ఈర్లపల్లి ముత్యాలు,కోషాదికారిగా గంటె పాక శివ కుమార్, ప్రచార కార్యదర్శిగా కందుల హనుమంతును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్రఉపాధ్య క్షులు అవ్వారి గోవర్ధన్, రాష్ట్ర కమిటి సభ్యులు దేశాపాక రవి,నాయకులు జల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష,కార్యదర్శులు మేడి పృధ్వి, గంటెపాక శ్రీ కృష్ణ, గుండు నర్సింహా, తుర్కపల్లి నరేష్, రాధారపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం ముందు రైతులు ఆత్మహత్యాయత్నం

**మోత్కూరు, జూలై 10(వార్త వేదిక సూర్య):** సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు అధికారం సంప్రదించిన ప్పటికీ స్పందన లేకపోవడంతో త్రీవ మనస్థాపానికి గురై ఇద్దరు రైతులు (తండ్రి, కుమారుడు) గురువారం నాడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన రైతులు కుమ్మరికుంట్ల శేఖర్ రెడ్డి, ఆయన కుమారుడు అనీష్ రెడ్డి గురువారం నాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద పురుగుల మందు తాగి పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించారు. ఈ ఘటన చూసిన తహశీల్దార్ కార్యాలయానికి కొచ్చే వారు (విజిటర్లు) వెంటనే అప్రమతమై వారిని అడ్డుకొని ప్రాణాపాయం నుంచి రక్షించారు. శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ....తమ సర్వేనెంబర్ 97/5లో ఉన్నా ఏడు ఎకరాల భూమిని సాగు చేసు కుంటున్నా.. సాగు కోసం తమ



భూమి పరిధిలోనే తాము బోరు వేసినప్పటికీ తమ భూమి ప్రక్కనే బండ మల్లయ్య అనే మరో రైతు వాల్టా చట్టానికి విరుద్ధంగా కేవలం 40 మీటర్ల దూరంలో అతను బోరు వేయడంతో తన బోరు పూర్తిగా ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇదే విషయంపై ఈ ఏడాది ఏప్రిల్ 24న తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఏలాంటి చర్యలు తీసుకుకపోవడంతో తాము ఆత్మహత్యకు యత్నిం చమని వారి కుమారుడు హనీష్ రెడ్డి తెలిపారు. ఈ స్థలాన్ని గతంలో ఆర్.ఐ. శ్రీనివాస్ ఓసారి పరిశీలించినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తమకు ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. రైతు ఆవేదన పై స్పందించిన తహశీల్దార్ జ్యోతి మాట్లాడుతూ వాల్టా చట్టానికి విరుద్ధంగా ఉన్న బోరును ఈనెల 11న సీజ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# గీత కార్మికులకు 14లోగా ఎక్స్‌గ్రేషియా
# 14న తిరుమలగిరి జరిగే సీఎం సభను అడ్డుకుంటాం

## తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్

**మోత్కూరు, జూలై 10(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో తాటి చెట్ల పైనుండి ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికులకు అందవల్సిన 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఏదాది నుంచి నేటి వరకు అందలేదని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొలకపూరి శ్రీకాంత్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నాడు మోత్కూరు మున్సిపల్ పరిధిలోని జామచెట్లబావి వద్ద విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం ఒక నెల రోజుల్లో పెండింగ్లో ఉన్న గౌడ కులస్తుల కుటుంబాలకు చెల్లించవల్సిన 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నేటి వరకు ఇంకా కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈనెల 14లోగా ఈ ఎక్స్గ్రేషియా అందించకపోతే 14న సూర్యాపేట జిల్లా తిరుమలగిరి లో జరిగే రేషన్ కార్డుల పంపిణీ కార్డు పంపిణీ, బహిరంగ సభకు గౌడ కులస్తులతో




కలిసి సీఎం సభను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గీత సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య, గౌడ సంఘం నాయకులు మడిపల్లి బిక్షం, మల్లేశం, పూజారి కొమురవెల్లి, గనగాని పరమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపుకు అనుమతులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ
# ఎడ్లబండ్లతో తహశీల్దార్ కార్యాలయం ముందు రైతుల నిరసన

**మోత్కూరు, జులై 10 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న బిక్కేరు వాగు నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపునకు అధికారులు అనుమతులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామ రైతులు గురువారం నాడు తహశీల్దార్ కార్యాలయం ముందు ఎడ్ల బండ్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బిక్కేరు వాగు నుండి ఎడ్లబండ్ల ద్వారానే గృహ నిర్మాణ అవసరాల కోసం ఇసుక తర లింపు తరలిస్తూ తమ కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నామని పేర్కొన్నారు. తాజాగా అధికారులు ట్రాక్టర్ల ద్వారా ఇచ్చిన అనుమతుల వల్ల తాము ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.



ఇప్పటికే ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపు కోర్టు నిషేధజ్ఞలు ఉన్నప్పటికీ అధికారులు కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు.


ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసమే అనుమతులు ఇచ్చామని అధికారులు చెబుతున్నప్పటికీ వాస్తవంగా 10 ట్రాక్టర్లు అక్రమంగా ఇతర గ్రామాలకు ఇసుకను తరలిస్తున్నారని.. దీనికి తోడు అధిక ధరలు వసూలు చేస్తూ. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ఇసుక తరలింపు పై జోక్యం చేసుకొని కొండగడప నుండి ట్రాక్టర్లకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండగడప రైతులు పాల్గొన్నారు.

# వలిగొండ సింగిల్ విండో సొసైటీలో నూతన సభ్యత్వాలకు వెంటనే అవకాశం కల్పించాలి

**వలిగొండ, జులై 10 (వార్తా వేదిక సూర్య):** వలిగొండ సింగిల్ విండో సొసైటీలో నూతన సభ్యులుగా చేరడానికి అర్హత ఉన్న ప్రతి రైతుకు సభ్యులుగా చేరేందుకు అవకాశం కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. గురువారం మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ జిల్లా పరిధిలోని అనేక సింగిల్ విండో సొసైటీల్లో నూతన సభ్యుల చేర్పింపు కోసం అవకాశం కల్పిస్తున్నారని, వలిగొండ సింగిల్ విండో సొసైటీలో మాత్రం నూతన సభ్యుల చేర్పింపుకు నేటికీ అవకాశం కల్పించడం లేదని, కేవలం సొసైటీలో భూములను తాకట్టు పెట్టి, మార్ట్ గేజ్ చేసుకున్న రైతులకు మాత్రమే సభ్యత్వం పొందే అవకాశం ప్రస్తుతం ఉండడం కాదని ఆయన అన్నారు. భూమి ఉండి సభ్యత్వం పొందేందుకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని అన్నారు. ఇప్పటికే అనేకమంది నూతన సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకొని ఉన్నారని, పెండింగ్ లో ఉన్న వారితో పాటు నూతన సభ్యుల చేర్పింపు కోసం వెంటనే అవకాశం




కల్పించేందుకు పాలకవర్గం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.



# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జూలై 10(వార్త వేదిక సూర్య):** మండలంలో ప్రజలు గురు పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో లక్ష పుష్పార్చన, సహస్రనామార్చన , అఖండ హారతి, ప్రసాద వితరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. స్థానిక మార్కండేశ్వర స్వామి దేవాలయం , లక్ష్మీనారాయణ స్వామి, దేశ్ ముఖి సాయి బృందావనం, కనుముకుల పద్మావతి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఆలయ చైర్మన్లు కడవేరు వెంకటేశం, సీత సత్యనారాయణ, కోట పుష్పలత మల్లారెడ్డి, అంకం వినోద్, సాయి బృందావనం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంటా నారాయణస్వామి, దేవాలయ ఉపాధ్యక్షుడు భోగ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీత కృష్ణ, ప్రతినిధులు దోర్నాల కరుణాకర్, ముసునూరి యాదగిరి మిరియాల వెంకటేశం, గుండు బాల నరసింహ, కేమ విష్ణుమూర్తి, మంగలపల్లి రాజా రమేష్, రవ్వ లక్ష్మయ్య శోభ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రచ్చ శ్రీనివాస్‌కు ఘన నివాళి



**వలిగొండ,జులై10(వార్తావేదిక సూర్య):** మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రచ్చ శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా ఆలిండియా లాయర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి గురువారం మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించే శ్రీనివాస్ మృతి చెందడం మండల ప్రజలకు, కుటుంబ సభ్యులకు తీరని లోటని ఆయన అన్నారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ, ఐటిపాముల రవి, ప్రభాకర్, మహేశ్వరం వెంకటేష్, కీసర్ల మహేందర్ రెడ్డి, కొమురెల్లి పురుషోత్తం రెడ్డి, సతీష్, యాదగిరి, కృష్ణ, పెద్దగోని కృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కు పంపిణీ

**వలిగొండ, జులై 10 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని ఆరూర్ గ్రామానికి చెందిన సంగు లిఖిత ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు కావడముతో వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు



అయిన రెండు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బాధితులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టెడి జనార్దన్ రెడ్డి, బండారు నారసింహ రెడ్డి, బండి రవి కుమార్, పోలేపాక చెమ్మయ్య, కొత్త నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**గట్టుప్పల, జులై 10 (వార్తా వేదిక సూర్య):** గట్టుప్పల్ మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో మంజూరు చేయించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నామని



జగన్నాథం గురువారం లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సామల యాదయ్య,మోదుగు బాల్రెడ్డి, నామని బుచ్చయ్య,భీమ గాని మల్లేశం,పగిళ్ల శంకరయ్య,మహమ్మద్ అబ్బాస్,ఇంగిలి యాదయ్య, ధర్మానాయక్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# పూర్వ ఉపాధ్యాయున్ని ఆత్మీయ సన్మానం చేసిన బాల్య విద్యార్థులు



**మోత్కూరు, జులై 10 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 1997–98 సం.లో 7వ తరగతి విద్యార్థులకు చదువులు చెప్పిన నాటి ఉపాధ్యాయులు అమృతంకు అప్పటి విద్యార్థులు గురు పౌర్ణమి సందర్భంగా గురువారం నాడు పాలడుగు గ్రామంలో నాటి జ్ఞాపకాలను గుర్తు .ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 1997-98 విద్యార్థులు 7వ తరగతి విద్యార్థులు గుదే మధుసూదన్ యాదవ్, కృష్ణా, పాండు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 10/07/2025, గురువారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 12,65,124/-**

**శ్రీ స్వామి వారికి 510 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 25,500/- |
| ప్రధాన బుకింగ్ | - | 65,300/- |
| కైంకర్యములు | - | 800/- |
| సుప్రభాతం. | - | 1900/- |
| బ్రేక్ దర్శనం. | - | 84,600/- |
| వ్రతాలు | - | 56,800/- |
| వాహన పూజలు | - | 9,200/- |
| VIP దర్శనం | - | 1,05,000/- |
| ప్రచారశాఖ | - | 9,450/- |
| పాతగుట్ట | - | 14,720/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,45,000/- |
| యాదఋషి నిలయం | - | 39,600/- |
| సువర్ణ పుష్పార్చన | - | 44,000/- |
| శివాలయం | - | 9,300/- |
| శాశ్వత పూజలు | - | ---- |
| పుష్కరిణి | - | 350/- |
| ప్రసాదవిక్రయం | - | 5,33,430/- |
| లాకర్స్ | - | 280/- |
| అన్నదానం | - | 1,19,894/- |
| ప్రసాద వితరణ | - | ---- |
| గోశాల | - | ---- |
| ఇతరములు | - | ---- |






# ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛత పక్వాడా



**భూదాన్ పోచంపల్లి, జులై 10 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని ధోతి గూడెం గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ చైతన్యం విద్యార్థుల అభివృద్ధిపై అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రం చేసి మొక్కలు నాటారు. విద్యార్థులు ఉపాధ్యా యులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. హై జీన్ అవగాహనపై ఫీజు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఓసీఎల్ ఎస్ ఇ ఆర్ పి ఎల్ హైదరాబాద్ ప్రతినిధులు సోహం మాలాకర్, వెంకట్ రామ్, శంకర్ నారాయణ, జాహ్నవి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








# ఆయిల్ ఫామ్‌తో అధిక లాభాలు : ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ, జూలై 10(వార్త వేదిక సూర్య):** ఆయిల్ ఫామ్ తో అధిక లాభాలు, వస్తాయని,దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం రోజు ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ నల్లగొండ ఆధ్వర్యంలో కొండ మల్లేపల్లి మండల కేంద్రం లోని నాయిని జమున మాధవరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా ఆయిల్ ఫామ్ మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలను నాటినారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి ద్వారా అధిక లాభాలు పొందొచ్చని ఆయన అన్నారు ఆయిల్ ఫామ్ మొక్కను ఒకసారి నాటితే నాలుగు సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు సరాసరిన ఎకరానికి 10 నుండి దిగుబడి చేసుకోవచ్చని మరి ఎకరానికి లక్ష 20 వేల నుండి 1,50,000 కు నిఖర ఆదాయాన్ని పొందవచ్చు అని అలాగే ఈ పంటకు జంతువుల నుండి గాని దొంగల నుండి గాని ఎటువంటి విడత ఉండదు అని అన్నారు ఆయిల్ ఫామ్ వేసిన ప్రతి రైతు ఈ పంట నుండి ప్రతినెల ఆదాయాన్ని తీసుకునే సౌకర్యం కలదు మిగతా పంటలతో పోల్చినప్పుడు ప్రకృతి వైపరీత్యాలు మరియు చీడపీడల నుండి తట్టుకున్న శక్తి చాలా ఉంటుందని తెలిపారు అనంతరం డి హెచ్ ఎస్ ఓ అనంతరెడ్డి మాట్లాడుతూ ఈ పంట సాగుకు ప్రభుత్వం 100% రాయితీ మొక్కలు సరఫరా చేస్తూ మొక్కకు నీరు అందించే డ్రిప్ పరికరాలను కూడా అందిస్తుందని మొదటి నాలుగు సంవత్స రాలకు మొక్కల యాజమాన్యానికి ఎగరానికి 4000చొప్పున ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రైతు ఖాతాలో జమ చేయ బడుతుందని తెలిపారు.

కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జమున రెడ్డి వుద్యాన అధికారి రవి నాయక్ రిషిత మాజీ ఎంపీపీ రేఖా రెడ్డి పిఎస్ఈఎస్ చైర్మన్ రేవంత్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తంగడపల్లి పెద్దమ్మ దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

### పెద్దమ్మ గుడి అధ్యక్షులుగా ఎన్నికైన చింతల రాజు ముదిరాజ్

### ఉపాధ్యక్షులుగా బొల్లమోని శ్రీకాంత్ ముదిరాజ్





**చౌటుప్పల్, జూలై 10 (వార్త వేదిక సూర్య):** తంగడపల్లి శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం సభ్యులు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది నూతన కమిటీ అధ్యక్షుడుగా చింతల రాజు ముదిరాజ్, ఉపాధ్యక్షుడు బొల్లమోని శ్రీకాంత్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులుగా గట్టు మొగులయ్య ముదిరాజ్, కందుల పుల్లయ్య, గౌరవ సలహాదారులుగా బొల్లమోని వెంకటయ్య, శంకరయ్య, ప్రధాన కార్యదర్శి గా బొల్లమోని స్వామి, కోశాధికారి గా నక్క రమేష్, కార్యదర్శిగా జిల్లామోనీ గణేష్ ఎన్నిక అయ్యారు .

# కిష్టయ్య కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే

**మోత్కూరు, జూలై 10(వార్త వేదిక సూర్య):** మండలంలోని అనాజి పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త, నిరుపేద కుటుంబానికి చెందిన బర్రె కిష్టయ్య ఇటీవల ఆకాల మృతి చెందారు. ఆయన ఆకాల మృతి చెందిన పట్ల గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనం తరం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కిష్టయ్య కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.

# పిఆర్సిని ప్రకటించాలి

### TSUTF జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య

**చౌటుప్పల్, జూలై 10 (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది అనంతరం మండల కమిటీ సమావేశం జరిగింది

– ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ PRC గడువు ముగిసి రెండు సంవత్సరాలు ఆలస్యమైందని వెంటనే 53/ పిట్మెంట్‌తో పిఆర్సి ప్రకటించాలని, పెండింగ్ డి.ఎ.లను చెల్లించాలని, ప్రభుత్వ పాఠశాల పర్యవేక్షణ కోసం ప్రత్యేక యంత్రం గాని నియమించాలని, PSHM పోస్టుల పదోన్నతులు కల్పించాలని, లివిద్యాశాఖలో గల



ఖాళీలను భర్తీ చేయాలని,డిప్యూఈవో, డైట్ లెక్చరర్స్,జెఎల్స్ పదోన్నతులు ఇవ్వాలని, 010 పద్దు కింద మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని, కెజిబివి ఉపాధ్యాయులకు సర్వీస్ రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొసను మమత, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు కే శ్రీనివాస్, ఎస్. పరమేష్, జి.జగన్,జి వెంకటేష్, సి హెచ్ శ్రీరాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీకల్లు బాధితులకు 10లక్షల పరిహారం

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు డిమాండ్

**హైదరాబాద్,జూలై10(వార్త వేదిక సూర్య):** కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు, బాధితులకు రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్తీ కల్లు ఘటనలో అనధికారికంగా ఆరుగురు మృతి చెందారు. ఒకటి రెండు సీసాల కల్లు తాగిన వారి కిడ్నీలు దెబ్బతిన్నాయి. కల్తీ కల్లులో సైకో ట్రాఫిక్ సబ్ స్టన్స్ కలిపినట్టు స్పష్టంగా తెలుస్తోంది. ఎక్సై÷–సజ్ శాఖ కల్లు కాంపౌండ్ వారితో కుమ్మక్కైకంది. ఈ ఘటన మొదటిసారి కాదు.. గతంలోనూ వెలుగు చూశాయి. ఎక్సై÷–సజ్ అధికారులు రోజూ కల్లు కాంపౌండ్‌లలో తనిఖీలు చేయాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వంచర్యలు తీసుకోవాలి‘ అని రామచందర్‌రావు అన్నారు.






# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**మోత్కూరు, జులై 10 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలోని తన నివాసంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం నాడు చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... కొత్త బస్టాండ్ ఎదురుగా పద్మశ్రీ కిరాణం షాపు నడిపిస్తున్న యాజమాని దోర్నాల నర్సయ్య (54) ప్రతిరోజు మాదిరిగానే గురువారం నాడు ఉదయం తన నివాస భవనం పైకి వాకిం గ్‌కి వెల్లారు. ఉదయం 5 గంటల ప్రాంతంలో బిల్డింగ్ పైకి వెళ్లి ఎంతకీ రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా నర్సయ్య ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన కనిపించడంతో ఈ ఘటన చూసిన కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనను చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా మోత్కూరు పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని మృతదేహాన్ని క్రిందకు దింపి పంచదామ చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య సమస్యలే ఆత్మహత్య కారణమని మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జులై 10 (వార్తా వేదిక సూర్య):**
మండల కేంద్రానికి చెందిన కిష్టం పార్వతమ్మ బుధవారం రోజున మధ్యాహ్నం అనారోగ్యంతో మరణించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి



భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, భూపని బలరాం, మాజీ వార్డ్ సభ్యులు ఉప్పరగొని యాదయ్య, బోయ నరసింహ, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, ఎర్రోళ్ల ముత్త య్య, బోయ శంకరయ్య, యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, బంగారు సత్తయ్య, దుర్గాం లింగస్వామి,సింగం కృష్ణ,ఏనుగు శివ, చెదురువెల్లి అబ్బాయ్య తదితరులు పాల్గొన్నారు

# నేనవాత్ పత్య నాయక్‌ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్


**దేవరకొండ, జూలై 10(వార్త వేదిక సూర్య):**
చందంపేట మండలం బొల్లారం గ్రామ పంచాయతీకి చెందిన నేనావత్ పత్యా నాయక్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ లోని బి.ఎన్.రెడ్డి నగర్ లో నీలాద్రి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని కలిసి పరామర్శించి వైద్య



ఖర్చులు నిమిత్తం సహాయం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బొల్లారం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్. నేనావత్ లాల్ సింగ్. నేనావత్ నరసింహా. మాత్య. నేనావత్ మాత బిఆర్ఎస్ వార్డు సభ్యులు మాజీ లోక్య. లక్పతి తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగంధర్ రెడ్డి

**దేవరకొండ, జూలై 10(వార్త వేదిక సూర్య):** కొండ మల్లెపల్లి పట్టణంలో వస్కుల విజయ & వెంకటేష్ దంపతుల కుమార్తె హన్సిక నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమంలో కొణిదల వెంకటయ్య , ఎలిమినేటి సాయి , పోలిశెట్టి శ్రీను, మస్కల కాశయ్య , ఖాదర్ భాయ్, కొడిదాల శీను , వస్కుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.






# క్షయ రహిత నల్గొండగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**నల్లగొండ,జూలై 10(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లాను టిబి ( క్షయ) రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సవాల్‌గా తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపు నిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో "టీబి ముక్త్ భారత్ అభియాన్" పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఆమె హాజరయ్యారు. సాంకేతికత అంతగా అభివృద్ధి చెందని రోజుల్లోనే మన దేశంలో కమ్యూనిటీ సహకారంతో అంటువ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొని పారద్రోలిన ఘనత వైద్య ఆరోగ్యశాఖకు ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని టీబి ని సైతం జిల్లా నుండి పూర్తిగా నిర్మూలించేందుకు ఒక సవాల్ గా స్వీకరించాలని అన్నారు. ఇందుకు వైద్య ఆరోగ్యశాఖ తోపాటు, సంబంధిత శాఖలు కృషి చేయాలని చెప్పారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న డాక్టర్లు, సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు విధులను సాధారణ పద్ధతిలో నిర్వర్తించకుండా, గుర్తింపు వచ్చేలా పనిచేయాలన్నారు. అక్టోబర్ 2 నాటికి క్షయ రహిత నల్గొండగా దిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా ఆశా ఏఎన్ఎంలు గ్రామాలకు వెళ్లి ప్రజలకు టి బి పట్ల అవగాహన కల్పించాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండే వారిని గుర్తించి చైతన్యం చేసి పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో రైస్ మిల్లులు ఎక్కువగా ఉండడం, దుమ్ము ,ధూళి ఎక్కువగా ఉన్నందున, ఈ ప్రాంతంలో టి బి వచ్చేందుకు ఆస్కారాలు ఎక్కువగా ఉన్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఇక్కడి ప్రజలకు, ప్రత్యేకించి రైస్ మిల్లులో పనిచేసే వారు, డ్రైవర్లు, హమాలీలు, ఇతరులు అందరికి పరీక్షలు నిర్వహించేందుకు ఒక షెడ్యూల్ రూపొందించాలని, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. వివరాలను ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేయాలని చెప్పారు. అలాగే ఆశ కార్యకర్తలు ప్రతి గ్రామ పంచాయతీని సందర్శించి టీబి పై అవగాహన కల్పించాలన్నారు. బాగా పనిచేసిన ఆశ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను సన్మానించడం జరుగుతుందని ఆమె తెలిపారు. నల్గొండ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం తరపున సుమారు 20 లక్షల రూపాయల విలువ చేసే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్ రే మిషన్‌ను వైద్య ఆరోగ్య శాఖకు ఇస్తున్నందుకు ఆమె రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులను అభినందించారు. జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. టీబి ముక్త్ భారత్ అభియాన్ కింద చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. జిల్లాలో క్షయ వ్యాధి నివారణకు సర్వేను ముమ్మరం చేయడం , గుర్తించిన రోగులకు వైద్య పరీక్షలతో పాటు, క్రమం తప్పకుండా చికిత్స అందించడం, జిల్లా నుండి పూర్తిగా టీబిని నివారించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు . 2024 లో జిల్లాలో 2426 టీబి కేసులు గుర్తించగా, ఇందులో 66 మంది చనిపోయారని, ఈ సంవత్సరం ఇప్పటివరకు 1296 మందిని గుర్తిస్తే పదిమంది చనిపోయారని,తక్కిన వారికి చికిత్స అందిస్తున్నామని చెప్పారు. రైస్ మిల్లులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో టీబి సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా మిర్యాలగూడలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీబి రహిత గ్రామపంచాయతీలలో భాగంగా 2023లో జిల్లాలో 36 గ్రామ పంచాయతీలలో, 2024లో 96 గ్రామ పంచాయతీలలో ఒక్క టీబి కేసు కూడా నమోదు కాలేదని, 2025 డిసెంబర్ నాటికి టీబి లేని జిల్లాగా అన్ని గ్రామ పంచాయతీలను తీర్చిదిద్దాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మాత్రు నాయక్, రైస్ మిల్లర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్‌మిల్లుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, తదితరులు మాట్లాడారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వోలు వేణుగోపాల్ రెడ్డి ,రవి,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,డిఎస్ఓ వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం కార్యదర్శి బాబి , ప్రతినిధులు భద్రం, వైద్యాధికారులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గడీల కుమార్ గౌడ్**



**నల్లగొండ,జూలై 10(వార్త వేదిక సూర్య):** హైదరాబాదులోని ఇందిరా పార్క్‌లో ఈనెల 15న జరిగే బీసీల మహాధర్నాలను విజయవంతం చేయాలని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గడీల కుమార్ గౌడ్ కోరారు.

కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని బీసీ ప్రతినిధుల ఫోరం కోరింది. ఈ సందర్భంగా కుమార్ గౌడ్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్ సగరలు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల15న ఇందిరా పార్క్‌లో జరిగే బీసీల మహాధర్నా పోస్టరును గురువారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో ఆవిష్కరిం చారు. గత ఎన్నికల కామారెడ్డి డిక్లరేషన్లో స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మించి, బీసీల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కారని పేర్కొన్నారు. బీసీ సామాజిక మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని 33 శాతం మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం కల్పించాలని అన్నారు.మాట తప్పి ఎన్నికలు జీ.ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్‌లలో 42 శాతం బీసీలకుఅవకాశం ఇవ్వాలన్నారు. బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టే మహా ధర్నాకు బీసీ బిడ్డలు,వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే,ఎంపీ ల వరకు రాష్ట్రంలోని అన్ని రాజకయపార్టీలు అన్ని సంఘాలు పెద్దయెత్తున పాల్గొనాలని ఈ వారు కోరారు.

ఈ కార్యక్రమంలో కనగల్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కడారి కృష్ణ,మాజీ కౌన్సిలర్ దండంపెల్లి సత్తయ్య,చింతల యాదగిరి, నల్లగొండ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నారగోని నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయి చికిత్సతో రోగిప్రాణాలను కాపాడిన యశోద వైద్య బృందం..

**నల్లగొండ,జూలై 10(వార్త వేదిక సూర్య):** ప్రాణాపాయ స్థితిలో రోగి ప్రాణాలను యశోదా హాస్పిటల్, మలక్‌పేట్, హైదరాబాద్ కు చెందిన రక్త నాళాల సమస్యల వైద్యబృందం అత్యంత క్లిష్టతరమైన ఓ కేసులో అనూహ్యమైన విజయాన్ని సాధించి ఓ నూతన అధ్యాయాన్ని సృష్టించారని యశోదా హాస్పిటల్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కే. శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ చిదుర తెలిపారు. గురువారం నల్లగొండ పట్టణంలోని మనోహర హొటల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా చిట్యాలకు చెందిన గౌరు అరుణ, 57 సంవత్సరాల మహిళ కుడి భుజంలో తీవ్రమైన నొప్పితో, వాపుతో యశోదా మలక్ పేట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అత్యవసర వైద్య చికిత్సా విభాగానికి వచ్చారని తెలిపారు. 23 గంటల వ్యవధిలోనే నిపుణులైన యశోదా హాస్పిటల్ మలక్ పేట వైద్య బృందం స్కానింగ్ చేసి అణెకు కుడి సబ్ క్లావియెన్ ఆర్టరీకి స్పెడొనేరీజం. రూప్చర్. ఉన్నట్లు నిర్ధారించారు. వెంటనే సరైన చికిత్స అందించకపోతే ఆమె ప్రాణాలకే ప్రమాదం.

వేగంగా స్పందించిన డా. రంజిత్ కుమార్ ఆనందసు, వాస్క్యులర్ మరియు ఎండోవాస్క్యులర్ సర్జన్ నేతృత్వంలోని వైద్య బృందం ఫెమొరల్ ఆర్టరీ ద్వారా లోకల్అ.నేస్తేసినా.తో రైట్. సుబ్క్లావినం. ఆర్టరీ.కి శస్త్ర చికిత్స జరిపి స్టెంట్ వేశారు. రక్తనాళంలో రూపుతుర్ని సమర్థంగా మూసివేసి సరిదిద్దారు. దీనివల్ల రోగికి సాధారణ రక్త ప్రసరణ తిరిగి మొదలయ్యింది.

ఈ రోగికి ఉన్న రహేమాటయిడ్. అర్ధరిటీస్. సమస్య కూడా ప్రమాదకరంగా పరిణమించే ప్రమాదం ఉన్నందున, జనరల్ ఫిజీషియెన్ డా. రంగ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా దానికి కూడా చికిత్స మొదలుపెట్టారు. అత్యాధునిక వైద్య నిపుణులు వైద్య బృందాల సమన్వయంలో అతి తక్కువ కాలంలోనే రోగి పరిస్థితి చక్కబడిందని తెలిపారు.అనేక వైద్య శాఖల నిపుణుల సహకారంతో పోషకాహార చికిత్సలు, శరీర ద్రవ సంతులనం తదితర విభాగాలకు చెందిన సమర్థులైన వైద్య బృందాల సమర్థమైన చికిత్స ద్వారా అత్యవసర పరిస్థితిలో హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రి అత్యవసర చికిత్సా విభాగానికి వచ్చిన 72 గంటల వ్యవధిలోనే రోగిపూర్తిగా కోలుకుని, ఆరోగ్యాన్ని పుంజుకుని ఆసుపత్రినుండి డిశ్చార్జ్ అయ్యిందన్నారు.ఈ విజయం మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్య బృందాల అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలకు, ఆసుపత్రిలో అందించే అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో కూడిన సేవలకు ఓ తార్కాణం అన్నారు. డైగ్నోసిస్. నుండి ఇమగెంగ్., ఇంటర్ధిసిప్లైనరీ. కేర్. వరకు ప్రతి దశలోనూ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన మలక్ పేట యశోదా




ఆసుపత్రి వైద్య బృందాల అంకిత భావం, సేవా భావం, నిబద్ధత, వృత్తి నైపుణ్యాలు అత్యవసర వైద్య సేవల విభాగానికి వచ్చిన ప్రతి కేసులోనూ ప్రస్ఫుటంగా తేటతెల్లమవుతున్నాయని తెలిపారు. మలక్‌పేట్ యశోదా హాస్పిటల్‌లో దేశంలోకెల్లా అత్యున్నతమైన ప్రమాణాలతోకూడిన ఆధునిక వైద్య సాంకేతికతతో, అత్యంత క్లిష్టమైన సమస్యలను పరిష్కరించే నిపుణుల బృందం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం

**గత పాలకులు ఇల్లు రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు**

**స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ కు కర్రు కాల్చి వాత పెట్టడం తథ్యం.**

**ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశాల వారిగా అమలు చేస్తాం.**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**





**దేవరకొండ, జూలై 10(వార్త వేదిక సూర్య):** దేవరకొండ మండలంలోని తాటికోల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని విధంగా రైతన్నల సంక్షేమం కోసం 9 రోజుల్లో 9 వేల కోట్లు పెట్టుబడి సాయాన్ని అందించింది మన ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు.

పేద ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఆశీర్వాదం మరింత ప్రోత్సాహాన్నిస్తుంది అని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం కోసం కృషి చేస్తున్నామని అలాగే సంవత్సరం నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు నిర్మాణలు చెప్పట్టడం జరుగుతుందని గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు మౌళిక వసతులు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు.

గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ నెల 14 వ తేదీన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీద అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం శ్రీకారం చుట్టబోతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## దొంతినేని భగవంతు రావు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జూలై 10(వార్త వేదిక సూర్య):** డిండి మండల పరిధిలోని రుద్రాయిగూడెం గ్రామానికి చెందిన దొంతినేని భగవంతు రావు గత కొన్ని రోజుల క్రితం మరణించగా నేడు దశదినకర్మ సందర్భంగా దొంతినేని భగవంతు రావు చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి, మనోధైర్యం కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, నాయకులు యాదగిరి రావు, దామోదర్ రావు, శ్రీనివాస్ రావు, హన్మంతు రెడ్డి, లోక్య నాయక్, మహమ్మద్ అలీ,సురేష్,కొండల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమీది సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## లక్కీ మినీ మార్ట్‌ను ప్రారంభించిన దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

**దేవరకొండ, జూలై 10(వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి పట్టణం సాగర్ రోడ్డు నందు, నర్ర వెంకటేష్ s/o సత్యయ్య నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ మినీ మార్ట్ ను దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పసునూరి యుగంధర్ రెడ్డి మరియు గంధం సురేష్, జితేందర్ యాదవ్, బొడ్డుపల్లి శంకర్, మంగ్యా నాయక్, అందుగుల వెంకటేష్, పెద్దిశెట్టి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక ఓటరు జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారుల (బిఎల్ఓ) పాత్ర కీలకం

**నల్లగొండ,జూలై 10(వార్త వేదిక సూర్య):** పారదర్శక ఓటరు జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారు ల (బి ఎల్ ఓ ) పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్. ఇలా త్రిపాఠి అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులకి ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా , 88- మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం, వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



బిఎల్ఓలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. తప్పులు లేని,పారదర్శక ఓటరు జాబితా తయారీలో బిఎల్ ల పాత్ర ప్రధానమని, ఓటరు జాబితా తయారీలో అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా రూపొందించాలని, ప్రజాస్వామ్యానికి ఓటరూ జాబితా ముఖ్యమని,అర్హులుమాత్రమే ఓటరుగా ఉండేలా చూడాలని, నాయకుల ఎంపికలో ఇది ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్యమైన భారత దేశంలో ఎన్నికల్లో ఓటరు జాబితా కీలకమన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని బి ఎల్ ఓ లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ సందర్భంగా సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు. వేములపల్లి తహసిల్దార్ హేమలత, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## జి వో నెంబర్ 282ను రద్దు చేయాలి

**- మల్లం మహేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**

**నల్లగొండ, జూలై 10 (వార్తా వేదిక సూర్య):** జి వో నెంబర్ 282ను రద్దు చేయాలని డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో కనగల్ మండల కేంద్రంలో 282 జివో కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పని దినాని 8గంటల నుండి 10గంటలు చేయడం అంటే కార్మికుల



హక్కులను కల్లారాయడమే అన్నారు. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మార్చాలని చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే బాటలో ప్రయాణిస్తూ కార్పొరేట్లకు దాసోహం అయి కార్మికులకు ఎటువంటి హక్కులు లేకుండా చేస్తున్నాయ్. మే డే స్ఫూర్తి తో 8గంటల పని విధానంతో పని చేస్తుంటే నేడు 10గంటలు పని చేయాలని జి వో లు తేవడం సిగ్గు చెట్టు అన్నారు, వెంటనే జి వో 282 రద్దు చేయాలనారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మహమ్మద్ అక్రమ్, శంకర్,షేక్ సలీం శివ, సయ్యద్ అఫ్రోజ్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.


## యోగా గురువులకు సన్మానం

**నల్లగొండ , జూలై 10 (వార్తా వేదిక సూర్య):** గురు పూర్ణిమ సందర్భంగా గురువారం బిజెపి కార్యాలయంలో ఉచిత నిత్య యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న రాపోలు వెంకటేశ్వర్లు గురూజీని, సింగం ప్రవీణ్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలంపల్లి శేఖర్, భజరంగ్ ప్రసాద్ లింగారెడ్డి, యాలాద్రి,రమేష్, కనకయ్య, రవీందర్ రెడ్డి, నారాయణరెడ్డి, రాజీవ్, భార్గవి శ్రీను, వనం శ్రవణ్, భూషణ్, చొక్కారపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# పర్యాటక స్థలి నల్గొండ







పూర్వం నల్గొండకు నీలగిరి అని పేరు ఉండేది. నల్గొండ జిల్లాకు ఉత్తరాన యాదాద్రి జిల్లా, ఈశాన్యాన సూర్యాపేట జిల్లా, దక్షిణాన గుంటూరు జిల్లా, తూర్పున కృష్ణా జిల్లాలు, పశ్చిమాన శంషాబాద్ మండలం, నైఋతిన నాగర్ కర్నూలు జిల్లాలు సరిహద్దులు. ఉద్యమాల పురిటిగడ్డగా పేర్కొనే నల్గొండ జిల్లాలో ఎందరో దేశభక్తులు, స్వాతంత్ర్యసమర యోధులు, నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించిన పోరాటయోధులు జన్మించారు. రజాకార్లను ఎదిరించిన కోదాటి నారాయణరావు, ప్రముఖ గాంధేయవాది రావి నారాయణరెడ్డి, స్వాతంత్ర్య సమరయోధుడు పులిజాల రంగారావు, ఆర్యసమాజ ప్రముఖుడు నూతి విశ్వామిత్ర, కమ్యూనిస్టు యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన మహిళ ఆరుట్ల కమలాదేవి, నిజాం వ్యతిరేక పోరాట యోధుడు కాసాని నారాయణలు ఈ జిల్లాకు చెందినవారే.

బహుళార్థసాధక ప్రాజెక్టుకు సరైన నిర్వచనం చెప్పగల నాగార్జున సాగర్ ఈ జిల్లాకు ప్రధాన ఆకర్షణ. మానవ నిర్మిత ఆనకట్టలలో ఆసియాలోనే ఇది అతిపెద్దది. క్రీ.శ. 2వ శతాబ్దంలో ఈ ప్రాంతంలో నివసించిన బౌద్ధమతాచార్యుడైన ఆచార్య నాగార్జునుని పేరుతో నిర్మించిన ఈ ప్రాజెక్టును 1955లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించాడు. జలాశయం మధ్యలోని నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం వరకూ కృష్ణా నది పొడవునా 3568 చ.కి.మీ. విస్తీర్ణంలో వ్యాపించిన రిజర్వ్ అడవి దేశంలో వన్యమృగ సంరక్షణ కేంద్రాలన్నింటికంటే పెద్దది. జిల్లాలోని యాదగిరి గుట్ట, తెలంగాణాలోని పర్వత ప్రాంత దేవాలయాల్లో ఎంతో పేరుపొందింది. ఇక్కడి లక్ష్మీనరసింహస్వామి గుడి అన్ని ప్రాంతాలవారికి దర్శనీయ పుణ్యక్షేత్రం. దేవాలయ నిర్మాణ రీతి ప్రాచీన ఆధునిక సంప్రదాయాల కలగలుపుగా ఉంటుంది. ఏటా రథోత్సవం జరుగుతుంది. ఫాల్గుణ మాసంలో బ్రహ్మోత్సవం, పెళ్ళిళ్ళు విరివిగా జరిగే ప్రదేశం. జిల్లాలోని ఆలేరుకు సుమారు ఆరుకిలోమీటర్ల దూరంలోని కొలనుపాక జైన మతానుయాయులకు ఒక పవిత్ర యాత్రాస్థలం. ప్రస్తుతం ఇక్కడ శ్వేతాంబర శాఖకు చెందిన ఒక జైన దేవాలయం నిత్య పూజారాధనతో విలసిల్లుతోంది. కాకతీయుల నాటి ప్రసిద్ధి చెందిన శివాలయాలు సూర్యాపేట మండలంలోని పిల్లలమర్రి గ్రామంలో ఉన్నాయి. వాడపల్లి తీర్థం ఈ జిల్లాలో అతి పెద్ద శైవ క్షేత్రము.శివరాత్రి నాడు పుణ్యస్నానాలు అచరించడానికి ప్రజలు అధిక సంఖ్యలో వస్తారు.ఇది కృష్ణా,మూసీ మరియు అంతర్వేది సంగమం.





## పానగల్

నల్గొండ జిల్లాలో ఉన్న ఈ దేవాలయానికి ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ ఉన్న ఒక స్తంభం నీడ సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ శివలింగం వెనకనే ఉండటం ఈ దేవాలయం ప్రత్యేకత. పచ్చల సోమేశ్వర స్వామి, ఛాయ సోమేశ్వరస్వామి దేవాలయాలు పానగల్‌లో వెలిశాయి. 11వ, 12వ శాతాబ్దాల్లో నిర్మించిన ఛాయ సోమేశ్వర స్వామి దేవాలయ ప్రాకారాలపైన రామాయణ,మహాభారత కథల శిల్పాలు చెక్కి ఉన్నాయి. ఖజురహోలో కన్పించే కొన్ని శృంగార దృశ్యాలు ఇక్కడి ప్రాకారాలపై దర్శనమిస్తాయి. ఇక్కడ నెలకొన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని కాంచనపల్లి శింగరాజు నిర్మించినట్టుగా చారిత్రిక ఆధారాలను బట్టి తెలుస్తున్నది.

## దేవరకొండ ఫోర్ట్


రాజులు పోయారు..రాజ్యాలు గతించాయి. కానీ.. అలనాటి కట్టడాలు నేటికీ ఆకట్టుకుంటూనే ఉన్నాయి. చరిత్రకు సజీవ సాక్ష్యాలైన ఎత్తైన కోటలు, బురుజులు, రాతి కట్టడాలు నల్లగొండ జిల్లాలోని దేవరకొండలో కనిపిస్తాయి. హైదరాబాద్ నగరానికి వంద కిలోమీటర్ల దూరంలో దేవరకొండ ఉంది. మహాత్మా గాంధీ బస్‌స్టేషన్ నుంచి ప్రతి పదిహేను నిమిషాలకు బస్సు సౌకర్యం ఉంటుంది. నల్లగొండ జిల్లా కేంద్రంనుంచి

దేవరకొండకు 60కిలోమీటర్ల దూరం. దేవరకొండ శివారులో ఉండే ఖిల్లాకు చేరుకోవాలంటే ఖిల్లా బజార్ నుంచి దారి ఉంటుంది. ఖిల్లా ఆవరణలోనే ఎత్తైన బురుజులు, కట్టడాలు పర్యాటకులను ఆకట్టుకుంటాయి. ఖిల్లా ప్రాంగణంలోకి ప్రవేశించగానే విశాల మైదానం..ఆహ్లాదకరమైన వాతావరణం ప్రకృతి రమణీయతకు అద్దం పడతాయి. ఖిల్లా ప్రాంగణం సమీపంలోనే కోట్ల బావి ఉంటుంది.

ఖిల్లా శివారుకు దగ్గరలో ఉన్నా అక్కడికి చేరుకోవాలంటే మెట్ల ద్వారా ఐదు కిలోమీటర్లు నడవాల్సిందే. ఖిల్లాపైకి చేరుకునే క్రమంలో పురాతన కట్టడాలు, పచ్చని చెట్లు, కోటలు, విశ్రాంతి గదులు, గృహలు ఆకట్టుకుంటాయి. ఖిల్లాపైకి చేరుకోగానే దేవరకొండ ఏరియల్‌వ్యూ మాదిరి పచ్చని పొలాలు, సుందరమైన దృశ్యాలు కట్టిపడేస్తాయి. ఖిల్లాపైనే శివాలయం, అక్కడే నీటి సరస్సు ఉంటుంది. గుర్రపు శాలలు, ఫిరంగి నాలా ఇప్పటికీ కనిపిస్తాయి. దేవరకొండలో ఖిల్లాతో పాటు దగ్గరలోనే ఉండే ఏకేబీఆర్ రిజర్వాయర్, డిండి ప్రాజెక్టులను కూడా సందర్శించవచ్చు.

## రాచకొండ కోట

రాచకొండ కోట పర్యాటక ప్రాముఖ్యత గల ప్రదేశం. పట్టాభిగుట్ట దగ్గర ఒక గుహ లోపల 'దశావతార' శిల్పాలు, పట్టణంలోని ఐదు దేవాలయాలు కాకతీయుల శిల్పకళకు చక్కటి నిదర్శనాలు. రేచర్ల నాయకులు రాచకొండ రాజధానిగా క్రీ.శ.1325 నుండి 1474 వరకు మొత్తం తెలంగాణను పరిపాలించారు. తెలంగాణలో ఇప్పటి వరకు ప్రభుత్వం దృష్టికి వచ్చిన ఇలాంటి గుహలు 17 ఉన్నాయి. ఇప్పుడు తాజాగా రాచకొండ గుట్టల్లో రెండు రాతి గుహలు వెలుగులోకి వచ్చాయి. చరిత్ర పూర్వయుగానికి చెందిన.. అంటే రాత కనిపెట్టక ముందు కాలం నుంచే తెలంగాణ ప్రాంతంలో ఆదిమానవులు నివసించే వారనడానికి నిదర్శనంగా వారు వేసిన చిత్రాలు ఈ గుహల్లో ఉన్నాయి. గుర్రాల గుట్ట మీద చాళుక్య యుగం నాటి వైష్ణవాలయం ఉంది. దీనికి సమీపంలోనే పెద్ద రాతి గుండ్ల మధ్య సహజసిద్ధమైన గుహ ఉంది. త్రిభుజాకార ముఖద్వారం ఉన్న ఈ గుహ సుమారు రెండు వందలమంది కూర్చునేంత వైశాల్యంతో ఉంటుంది. గుహలో తూర్పు పడమరలకు సహజ ద్వారాలుండగా ఉత్తర.. పడమర గోడలు ఏటవాలుగా ఉన్నాయి. ఒక పెద్ద



గుండుపై మరో బండరాయి పడడంతో ఈ గుహ ఏర్పడింది. ఉత్తరం వైపు చూస్తున్న ఏటవాలు రాతి గోడ ఉపరితలం మీద చిత్రలేఖనాలున్నాయి. తూర్పు నుంచి పడమర వైపు కొనసాగుతున్న ఈ గోడకు మొదట మనుషుల బొమ్మలు కనిపిస్తాయి. తరువాత దీర్ఘ చతురస్రాకారంలో పటం (డిజైన్) బొమ్మ ఉంది. కాకతీయుల తర్వాత తెలంగాణ ప్రాంతానికి రాజధానిగా వర్ధిల్లిన రాచకొండ చరిత్రకు సాక్ష్యంగా కొన్ని కట్టడాలు ఇక్కడ దర్శనమిస్తాయి.



## ఫణిగిరి

సూర్యాపేటకు 35 కిలోమీటర్ల దూరాన ఈ ఫణిగిరి ప్రాంతం ఉంటుంది. ఇక్కడ 1వ, 2వ శతాబ్దాల బౌద్ధ కాలం నాటి అవశేషాలను వెలికితీయటంతో ఇది ప్రాచుర్యంలోకి వచ్చింది. సుమారు 25 చైత్య మండువాలను, స్థూపాలను మందమైన ఇటుక ప్రాకారాలతో నిర్మించారు.సున్నపురాతిలో చెక్కబడిన శిల్పాలు వ్యక్తీకరణ కళలను మౌనంగా వర్ణిస్తాయి. శ్రీ రాముని దేవాలయం కూడా ఒకటి ఇక్కడ ఉంటుంది.

## బుద్ధవనం శ్రీపర్వతం




నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన 'థీమ్ పార్కు' ఇది. 279 ఎకరాల్లో విస్తరించి ఉంటుంది. ఇది సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ఉద్యానవనంలో బుద్ధుని వారసత్వ చిత్రాలు తెలంగాణ అవశేషాలను భద్రపర్చారు. అమరావతి స్థూపం యొక్క ప్రతిరూపం అదే ప్రమాణంలో ఇక్కడ కనిపిస్తుంది. ఇసుకరాయిలో చెక్కి, పలకలతో పొదిగిన ఈ స్థూపం అతి సుందరంగా ఉంటుంది. సున్నపురాయిలో చెక్కిన బుద్ధభగవానుడి జీవిత ఘట్టాలు చూపరులకు ఎంతో కుతూహలాన్ని, ఆనందాన్ని కలిగిస్తాయి. రంగు రంగుల పూలమొక్కలతో, పచ్చని పరిసరాలతో కూడిన ఈ ప్రాంతం పర్యాటకులు సేద తీరేందుకు ఎంతో అనువుగా ఉంటుంది. ఇక్కడ ఏర్పాటు చేసిన బుద్ధ ఎక్స్ ప్రెస్ అనే బొమ్మల రైలుపై ప్రయాణిస్తూ ఈ పరిసరాలను వీక్షించొచ్చు.

**హైదరాబాద్ కు 146 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.**
**నల్గొండకు 48 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.**

## నాగార్జునసాగర్

నాగార్జున సాగర్ ప్రాజెక్టు..ఎత్తిపోతల, అనుపు..నాగార్జున కొండ మ్యూజియం ఇక్కడి ప్రధాన సందర్శన ప్రాంతాలు. జల కళ సంతరించుకున్నప్పుడు అయితే ఈ ప్రాజెక్టు దగ్గర పర్యాటకులు బారులు తీరుతారు. సాగర్ నిండి ప్రాజెక్టు గేట్లు ఎత్తితే అది కనువిందే. ఇలాంటి సందర్భం వచ్చిందంటే చాలు అటు హైదరాబాద్ నుంచి ఇటు ఏపీ నుంచి పర్యాటకులు భారీ ఎత్తున క్యూకడతారు. పనిలో పనిగా నాగార్జున కొండ, బోటింగ్ షికారు కూడా పూర్తి చేసుకుంటారు. దేశంలోనే రిజర్వాయర్లలో నాగార్జునసాగర్ రెండవ స్థానంలో ఉంది. పొడవులో మొదటిది ఇదే. నాగార్జునసాగర్ డ్యామ్ ప్రధాన కట్టడం 490 అడుగుల ఎత్తు కలిగి 1.6 కిలోమీటర్ల పొడవుతో 26 గేట్లతో ఉంది. ప్రతి గేటు 42 అడుగుల వెడల్పు కలిగి 45 అడుగులు ఎత్తు ఉంటుంది. ఈ సాగర్ ద్వారా నల్గొండ, ఖమ్మం, కృష్ణా, గుంటూరు జిల్లాలకు సాగునీరు అందుతుంది. అంతే కాకుండా ఇక్కడ పెద్ద జల విద్యుత్ కేంద్రం కూడా ఉంది. కృష్ణా నదిపై నిర్మించిన ఆనకట్టల్లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు అతి పెద్దది. ఇది ఒక బహుళార్థసాధక ప్రాజెక్టు. తెలంగాణలో నల్గొండ జిల్లా నందికొండ వద్ద నిర్మించిన ఈ ఆనకట్టను మొదట్లో నందికొండ ప్రాజెక్టు అని పిలిచేవారు. ఈ ప్రాంతానికున్న చారిత్రక ప్రాధాన్యం వలన ఈ ప్రాజెక్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు అని పేరుపెట్టారు. నాగార్జునసాగర్ పట్టణం మూడు భాగాలుగా విభజించారు. ఆనకట్టకు దక్షిణాన విజయ పురి సౌత్ (వీ.పీ.సౌత్) (గుంటూరు జిల్లా), ఆనకట్ట దాటిన వెంటనే ఉత్తరాన పైలాన్ (నల్గొండ జిల్లా), ఉత్తరాన కొండ మీద హిల్ కాలనీ (నల్గొండ జిల్లా) ఉన్నాయి. నాగార్జునసాగర్ ప్రముఖ బౌద్ధ చారిత్రక స్థలం కూడా. శాతవాహనుల కాలంనాటి శ్రీ పర్వతమే నాగార్జున కొండ. ఆచార్య నాగార్జునుడు ఈ ప్రాంతంలో బోధనలు చేసినట్లుగా చారిత్రక ఆధారాలు ఉన్నాయి.

జలాశయం నిర్మాణ సమయంలో ఇక్కడ లభించిన అమూల్యమయిన చారిత్రిక కట్టడాల శిథిలాలను జలాశయం



మధ్యలో "నాగార్జున కొండ" అని ఇప్పుడు పిలిచే మ్యూజియంలో భద్రపరిచారు. ఆ మ్యూజియాన్ని నాగార్జునకొండ మ్యూజియం అంటారు. భారతదేశ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చేతుల మీదుగా 1955 డిసెంబరు 10 నాడు పునాది రాయి పడింది. భారత దేశ మూడవ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చేతుల మీదుగా 1967 లో కుడి, ఎడమ కాలవ లోనికి నీటి విడుదల జరిగింది. గతంలో ఈ ప్రాంతాన్ని ఇక్ష్వాకులు, శాతవాహనులు పరిపాలించేవారు. ఆ కాలంలో నిర్మించిన అనేక బౌద్ధ స్థూపాలు ఇతర కట్టడాలు ఈ జలాశయంలో మునిగిపోయే పరిస్థితి ఏర్పడింది. వాటి పరిరక్షణకు వాటిలో చాలా వాటిని యథాతథంగా పెకిలించి జలాశయం మధ్యలో నెలకొని వున్న నాగార్జున కొండపైకి తరలించి అక్కడ వాటిని ఏర్పాటు చేశారు. అక్కడ ఒక మ్యూజియం కూడా నిర్మించి అందులో ఆనాటి అనేక వస్తువులను ప్రదర్శనకు ఉంచారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం కృష్ణానది నీటిని తమిళ దేశానికి తీసుకుపోయేందుకు కృష్ణా పెన్నా నదులను అను సంధానించేందుకు "కృష్ణాపెన్నార్ ప్రాజెక్ట్"ను బృహత్తర ప్రణాళికగా తలపెట్టింది. ఇది తెలిసి ముక్త్యాల రాజాగా పిలిచే వాసిరెడ్డి రామగోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్ ఆంధ్ర ప్రాంతంలోని తొమ్మిది జిల్లాలలో ప్రతివూరు తిరిగి (38వేల మైళ్ళు) నాగార్జునసాగర్ నిర్మాణానికి సంతకాలు సేకరించి ప్రభుత్వానికి పంపారు. ఆ సమయంలోనే డా.కె.ఎల్.రావు ద్వారా పూర్వం హైదరాబాదు నవాబు ఆలీయవార్ జంగ్ కృష్ణా నదిపై పరిశోధన చేయించి ప్రణాళికలు తయారు చేయించాడని విన్నారు. అన్వేషించి ఆ రిపోర్టులు సాధించారు. నందికొండ ప్రాజెక్ట్ స్వరూప స్వభావాలు తెలుసుకోవడానికి స్వయంగా క్షేత్రాన్వేషణకు పూనుకున్నారు. ఎన్నో వ్యయప్రయాసలకు లోనై మాచర్ల దగ్గర నదీలోయను దర్శించారు. స్వంత ఖర్చుతో నెల నెలా జీతాలు ఇచ్చి మైసూరు ప్రభుత్వ రిటైర్డు ఛీఫ్ ఇంజినీరు నరసింహయ్య, పి.డబ్ల్యు.డి రిటైర్డు ఇంజినీరు గోపాలాచార్యులు ద్వారా అంచనాలు, ప్లానులు తయారు చేయించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ముక్త్యాల రాజా కార్యదక్షతకు, దేశ సేవా తత్పరతకు, నిస్వార్థ సేవా నిరతికి గొప్ప ఉదాహరణ.

## కొలనుపాక



ఆలేరు మండలంలోని కొలనుపాక వీరశైవ సిద్ధ క్షేత్రం. శైవమత స్థాపకుడుగా పూజలందుకుంటున్న శ్రీ రేణుకాచార్య ఇక్కడే లింగోద్భవం పొంది వేయి సంవత్సరాలు. భూమండలం మీద శైవ మత ప్రచారం చేసి, మళ్లీ ఇక్కడే లింగైక్యం పొందినట్టు సిద్ధాంత శిఖామణి అనే గ్రంథంలో రాసి వుందని స్థలపురాణం. దేవాలయ ఆవరణనిండా ఎన్నో శిథిలమైన శాసనాలు, ఛిద్రమైన విగ్రహాలు మనకు కన్పిస్తాయి. దేవాలయ ప్రాంగణాన్ని, ప్రాకార మండపాలనే మ్యూజియంగా ఏర్పాటు చేశారు పురావస్తుశాఖ వారు. ఈ ఆలయం క్రీ.శ 1070 1126 మధ్య నిర్మాణం జరిగినట్లు భావిస్తున్నారు. పశ్చిమ చాళుక్యుల పాలనలో నిర్మించి ఉంటారని చరిత్ర కారులు అంచనా వేస్తున్నారు. ఈ దేవాలయంలోని మూలవిరాట్టు 1.5 మీటర్ల ఎత్తులో ఉండటం ఇక్కడి ప్రత్యేకత. వేల సంఖ్యలో ప్రతినిత్యం భక్తులు ఈ ప్రాంతాన్ని సందర్శించుకుంటారు.

హైదరాబాద్ నుంచి 78 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.

## పిల్లలమర్రి దేవాలయం

కాకతీయ రాజుల పాలనాకాలంలో నిర్మించిన అనేక దేవాలయాలకు ఈ గ్రామం ప్రసిద్ధి. ఈ దేవాలయాలు, ప్రాకారాలపై చెక్కిన చిత్రాలు, శాసనాలతో, రాతిలో మలిచిన స్థూపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. ఇక్కడికి దగ్గరలో వెలసిన చెన్నకేశవస్వామి వారిని ఎంతో మంది భక్తులు దర్శించుకుంటారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి–మార్చి నెలల్లో జరిగే తిరునాళ్లలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఇది సూర్యాపేట జిల్లాలో ఉంది. సూర్యాపేట పట్టణానికి ఇది 10 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది.



# సినీ వార్తలు



## కార్తీ కొత్త సినిమా మార్షల్

తమిళ హీరో కార్తీ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజిగా ఉన్నాడు. విభిన్న కథలతో సినిమాలు చేస్తూ తనకంటూ సెపరేట్ గుర్తింపు తెచ్చుకున్నాడు. అటు తమిళ్ తో పాటు ఇటు తెలుగులోను కార్తీ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. కార్తీ నటించిన యుగానికి ఒక్కడు, ఖైదీ, ఊపిరి, ఆవారా, ఖాకి, సర్దార్ వంటి సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచాయి. కార్తీ సినిమా అంటే మినిమం గ్యారెంటీ– అనే అభిప్రాయం సినిమా ప్రేక్షకుల్లో ఉంది. ప్రస్తుతం సర్దార్ కు సీక్వేల్ సర్దార్ 2 తో పాటు– మరో సూపర్ హిట్ ఖైదీ కి సీక్వెల్ ఖైది 2లో నటిస్తున్నాడు కార్తీ. ఇక ఇప్పుడు మరో సినిమా చేస్తున్నాడు. కార్తీ కెరీర్ లో 29వ సినిమాగా వస్తున్న ఈ సినిమాకు 'మార్షల్' అనే టైటిల్ ను ఫిక్స్ చేస్తూ అఫీషియల్ పోస్టర్ ను రిలీజ్ చేసారు మేకర్స్. నేడు చెన్నైలో పూజా కార్యక్రమాలతో మొదలైన ఈ సినిమాకు కోలీవుడ్ సూపర్ హిట్ సినిమా తనక్కారన్ డైరెక్ట్ చేసిన యంగ్ దర్శకుడు 'తమిళ' దర్శకత్వం వహిస్తున్నాడు. యంగ్ సెన్సషన్ సాయి అభ్యంకర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా భారీ బడ్జెట్‌తో నిర్మించాలని ఎ÷–లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా కథ రామేశ్వరం నేపథ్యంలో సాగుతుండడం మెజారిటి పోర్షన్ సముద్రం లొకేషన్స్ షూట్ చేయాల్సి ఉందట. అత్యంత భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న మార్షల్ సినిమాను డ్రీమ్ వారియర్ పిచర్స్ బ్యానర్ పై ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.

## కొత్తపల్లిలో ఒకప్పుడు ట్రైలర్ విడుదల

'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' బాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన నిర్మాత ప్రవీణ పరుచూరి.. ఇప్పుడు 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అనే సినిమాతో, దర్శకురాలిగా, పరిచయం అవుతున్నారు. రవీంద్ర విజయ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి రానా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా జులై 18న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం – ట్రైలర్ విడుదల చేసింది. ఇది ఊహించని ట్విస్ట్ లతో.. నాన్ స్టాప్ కామెడితో



ఆకట్టుకుంది. ఇందులో రామకృష్ణ అనే యువకుడు ఒక చిన్న పట్టణంలో డ్యాన్స్ స్టూడియో నడుపుతుంటాడు. అతను సావిత్రిని ప్రేమిస్తుంటాడు, ఆమె కూడా అతని భావాలకు స్పందిస్తున్నట్లు– కనిపిస్తుంది. ఓ రోజు సావిత్రి అతన్ని గడ్డివాము వద్ద కలవమని అడుగుతుంది. ఆనందంగా వెళ్లిన రామకృష్ణ జీవితంలో అప్పటి నుంచి భారీ మలుపు తిరుగుతుంది. ఇది కేవలం ప్రేమకథ మాత్రమే కాకుండా, ఒక అనూహ్యమైన మిస్టరీ, దైవిక సంబంధాల నడుమ నడిచే కథ గా మారుతుంది. ఇక మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రల్లో నటిస్తూ తమ పాత్రలకు స్వచ్ఛమైన అమాయకత్వాన్ని తీసుకొచ్చారు. రవీంద్ర విజయ్ కూడా తన పాత్ర ద్వారా బలమైన ప్రభావాన్ని చూపిస్తున్నారు. మొత్తానికి 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించడంలో సఫలమైంది. ఈ సినిమా జులై 18 న విడుదలకు సిద్ధమవుతుంది. రొటీన్ ప్రేమ కథలకు భిన్నంగా మలచిన ఈ గ్రామీణ డ్రామా ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని ఇచ్చే అవకాశం ఉంది.




## బాహుబలి విడుదలై
# పదేళ్లు పూర్తి

### రాజాసాబ్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన క్లాసిక్ మూవీ 'బాహుబలి' మొదటి భాగం విడుదలై పది సంవత్స రాలు పూర్తయింది. ఈ సందర్భంగా అభిమానులే కాకుండా, చిత్ర బృందమంతా పాత జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోయారు. అదే సమయంలో ప్రభాస్ మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. అది కూడా ఈసారి తన స్టైలిష్ లుక్ తో. ప్రస్తుతం ప్రభాస్, డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ది రాజా సాబ్' షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో మొదటి నుంచి సంబంధం ఉన్న మాస్ ప్రొడ్యూసర్ ఎస్.కె.ఎన్ తాజాగా సెట్స్ నుంచి ఓ ఫోటోను షేర్ చేయగా, అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో ప్రభాస్ కనిపించిన విధానం అభిమానుల మన్ననలు పొందుతోంది. స్టైలిష్ గా ఓ వింటేజ్ లుక్‌లో – ఓపెన్ షర్ట్, కూల్ గ్లాసెస్, లైట్ బీట్ క్రాఫ్ట్ లుక్ లో కనిపించిన ప్రభాస్ యూత్‌ఫుల్ ఎనర్జీకి ప్రతీకగా నిలిచాడు. చాలాకాలం తర్వాత ప్రభాస్‌ను ఇలాంటి మాస్ క్లాస్ లుక్‌లో చూసిన అభిమానులు తెగ సంబరపడిపోతున్నారు. ఇదే సందర్భంగా ఎస్‌కెఎన్ చేసిన వ్యాఖ్యలు కూడా ఫ్యాన్స్‌ను ఉత్సాహపరిచాయి. 'ఇది కేవలం ఓ బర్త్‌డే మూమెంట్ మాత్రమే కాదు, రాబోయే విజయం కోసం మొదటి సూచన కూడా..! ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ సన్నివేశాలు మెస్మరైజ్ చేస్తాయనడం గ్యారంటీ–' అంటూ తెలిపాడు. బాహుబలి పదేళ్లు పూర్తి చేసుకున్న స్పెషల్ రోజున ఇలా ప్రభాస్ నుంచి వచ్చిన తాజా లుక్ అభిమానులకు డబుల్ ట్రీట్ ఇచ్చిందని చెప్పొచ్చు.

# స్పోర్ట్స్ | SPORTS

## ఇంగ్లాండ్‌ను తొలి సెషన్‌లోనే దెబ్బకొట్టాడు

### లార్డ్స్ టెస్టులో టీమ్‌ఇండియా హవా
### ఇంగ్లాండ్ నడ్డి విరిచిన నితీశ్ కుమార్ రెడ్డి

లార్డ్స్ టెస్టులో టీమ్‌ఇండియా యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి జట్టుకు తొలి సెషన్‌లోనే బ్రేక్ ఇచ్చాడు. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్‌ను తొలి సెషన్‌లోనే దెబ్బకొట్టాడు. ఓపెనర్లు జాక్ క్రాలీ (18 పరుగులు), బెన్ డకెట్ (23 పరుగులు) ను పెవిలియన్ చేర్చి టీమ్‌ఇండియా డగౌట్‌లో జోష్ నింపాడు. దీంతో 50 పరుగులలోపే ఇంగ్లాండ్ రెండు వికెట్లు కోల్పోయింది.డ్రింక్స్ బ్రేక్ వరకు 14వ ఓవర్‌లలో ఇంగ్లాండ్ స్కోర్ 39–0. ఇక డ్రింక్స్ బ్రేక్ అనంతరం కెప్టెన్ గిల్, నితీశ్‌కు బంతినిచ్చాడు. అయితే రెండో బంతికే డకెట్ ఫోర్ బాదాడు. ఆ తర్వాత బంతికే డకెట్‌ను అద్భుత బంతితో నితీశ్ బోల్తా కొట్టించాడు. నితీశ్ వేసిన షార్ట్ బాల్‌ను ఆడేందుకు డకెట్ ప్రయత్నించాడు. అది బ్యాట్‌కు ఎడ్జ్ అయ్యి కీపర్ రిషబ్ పంత్ చేతిలో పడింది. దీంతో ఇంగ్లాండ్ 43 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఇలా జట్టుకు నితీశ్ తొలి బ్రేక్ ఇచ్చాడు.ఇక డకెట్ ఔట్ అవ్వడంతో ఒలీ పోప్ క్రీజులో వచ్చాడు. ఎదుర్కొన్న రెండో బంతిని సింగిల్‌గా మలిచాడు. ఆఖరి బంతికి జాక్ క్రాలీ క్రీజులో ఉన్నాడు. ఈసారి కూడా సింపుల్‌గా స్లో డెలివరీ వేశాడు నితీశ్. ఈ బంతి కూడా క్రాలీ బ్యాట్‌ను తాకి వికెట్ల వెనుక కీపర్ చేతుల్లో పడింది. అంతే క్రాలీ 43 బంతులాడిన క్రాలీ 18 పరుగుల వ్యక్తిగత స్కోర్‌తో పెవిలియన్ చేరాల్సి వచ్చింది. దీంతో ఇంగ్లాండ్ డగౌట్ నిశబ్దంగా మారిపోయింది. అలా నాలుగు బంతుల వ్యవధిలో ఇంగ్లాండ్ ఓపెనర్లు ఇద్దరినీ కోల్పోయింది. ప్రస్తుతం 22 ఓవర్లకు ఇంగ్లాండ్ 73–2 స్కోర్ తో ఉంది. క్రీజులో జో రూట్ (19), ఒలీ పోప్ (7) ఉన్నారు.

కాగా నితీష్ పెర్ఫార్మెన్స్‌కు ఫిదా అయిన కెప్టెన్ గిల్ మామా అంటూ మరింత ఉత్సాహపరిచాడు. స్టంప్స్ మైక్‌లో రికార్డు అయిన ఆడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. టీమిండియా మరోసారి టాస్ గెలవడంలో విఫలమైంది, ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో ఇది వరుసగా మూడో టాస్ ఓటమి. లార్డ్స్‌లో జరిగిన మూడవ టెస్ట్‌లో, ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తొలి బౌలింగ్ స్పెల్‌ను జస్ప్రిత్ బుమ్రా, ఆకాశ్ దీప్ ప్రారంభించారు. పది ఓవర్ల తర్వాత కూడా వికెట్ రాకపోవడంతో బౌలింగ్ స్పెల్ మార్చారు. నితీష్ రెడ్డిని బౌలింగ్‌కు దించాడు కెప్టెన్ గిల్.

కెప్టెన్ తనపై ఉంచి నమ్మకాన్ని నితీష్ ప్రూవ్



చేసుకున్నాడు. మూడో బంతికే డకెట్‌ను అవుట్ చేశాడు. రెండో బంతికి ఫోర్ కట్టిన ఇంగ్లీష్ ఓపెనర్‌ను తర్వాత బంతికే బోల్తా కొట్టించాడు. లెగ్ సైడ్ వేసిన షార్ట్ బంతి రావడంతో దాన్ని కూడా బౌండరిగా మార్చాలని చూశాడు. కానీ అతని ఎత్తు పారలేదు. బంతి డకెట్ గ్లౌవ్‌కు తగిలి పంత్ చేతికి చిక్కింది. అంతే 23 పరుగులు చేసిన డకెట్ పెవిలియన్ బాటపట్టాల్సి వచ్చింది. అదే ఓవర్‌లో ఆఖరి బంతికి నితీష్ రెడ్డి మరో మ్యాజిక్ చేశాడు. ఈసారి మరో ఓపెనర్ క్రాలేని అవుట్ చేశాడు. 4 బంతుల వ్యవధిలోనే ఇద్దరు ఓపెనర్లను అవుట్ చేశాడు. బంతిని లూప్ చేయడంతో క్రాలే టెంప్ట్ అయ్యాడు. దీంతో బంతి గ్లోవ్‌ను తాకుతూ స్టంప్స్ వెనుక ఉన్న పంత్ చేతిలో పడింది. దీంతో క్రాలే 18 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. తొలి ఓవర్‌లోని వికెట్లు తీయడంతో టీమిండియా కెప్టెన్ సహా సహచర ఆటగాళ్లంతా నితీష్ రెడ్డిని మరింతగా ప్రోత్సహించారు. తెలుగులో మాట్లాడుతూ శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. ఓ అద్భుతమైన బంతిని చూసి బాగుందిరా మామా అంటూ పొగడటం స్టంప్‌మైక్‌లో రికార్డు అయింది. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో బాగుందిరా మామా అనే హ్యాష్ ట్యాగ్‌తో ట్రెండ్ అవుతోంది. అంతే కాదు వాట్ రా రెడ్డి అనే మాట కూడా బాగా ట్రెండ్ అవుతుంది. సాధారణంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ప్లేయర్లు ఒకే టీంలో ఉండటంతో వారి వారి భాషల్లో ఉండే ట్రెండీ వర్డ్స్ తరచూ మాట్లాడుతుంటారు క్రికెటర్లు. దీనికి తోడు ఐపీఎల్ రాక కూడా వారిని మరింత లోకలైజ్ చేసింది. ఆయా ఫ్రాంఛైజీల కోసం ప్రమోషన్స్ కూడా ఆయా భాషల్లో చేస్తున్నారు. అందుకే ఇలాంటి ట్రెండీ వర్డ్స్‌ను క్రికెటర్లు ఈ మధ్య కాలంలో తరచూ వాడుతున్నారు. ఇప్పుడు నేషనల్ టీమ్‌కు ఆడినప్పుడు కూడా సదరు ఆటగాడిని ప్రోత్సహించేందుకు వారి భాషలోనే చెబుతున్నారు. ఇక్కడ గిల్ చేసింది కూడా అదే. మొన్నటి ఐపీఎల్ వరకు దేశ విదేశ క్రికెటర్లంతా కూడా తగ్గేదేలే అన్న డైలాగ్‌ను, ఆ బాడీ లాంగ్వేజ్‌ను బాగా వాడేశారు. ఐపీఎల్‌లో భారీ స్కోర్ చేసినా మంచి వికెట్లు తీసిన ఈ సిగ్నేచర్ స్టైల్‌లో క్రికెట్ అభిమానులను ఉత్సాహ పరిచేవాళ్లు.

## చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు

### ఇంగ్లాండ్‌పై టీమ్‌ఇండియా గ్రాండ్ విక్టరీ

భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో మరో మ్యాచ్ మిగిలుండగానే 3– 1 తేడాతో నెగ్గింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నాలుగో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 127 పరుగుల లక్ష్యాన్ని 17 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. స్మృతి మంధాన (32 పరుగులు), షఫాలీ వర్మ (31 పరుగులు), రోడ్రిగ్స్ (24 పరుగులులి), హర్మన్‌ప్రీత్ కౌర్ (26 పరుగులు) రాణించారు.అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేసింది. భారత బౌలర్ల దెబ్బకు ఇంగ్లాండ్ విలవిల్లాడింది. సోఫియా డంక్లీ (22 పరుగులు) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో రాధా యాదవ్ 2, శ్రీ చరణి 2, అమన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ ఒక్కో వికెట్ తీశారు. కాగా, ఇరుజట్ల మధ్య ఐదో మ్యాచ్ జూలై 12న జరగనుంది. ఈ మ్యాచ్‌కు ఎడ్జ్‌బాస్టన్ వేదిక కానుంది. మొదటి రెండు టీ20ల్లో నెగ్గిన టీమ్‌ఇండియా మూడో మ్యాచ్‌లో త్రుటిలో విజయాన్ని చేజార్చుకుంది. మూడో మ్యాచ్‌లో భారత్ 5 పరుగుల స్వల్ప



తేడాతో ఓడింది.

ఇక నాలుగో టీ20లో టీమ్‌ఇండియా కమ్‌బ్యాక్ ఇచ్చింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ పట్టేసింది. అయితే ఇంగ్లాండ్‌పై సిరీస్ నెగ్గడం భారత మహిళల జట్టుకు ఇదే తొలిసారి. ఇరుదేశాల మధ్య ఇప్పటి వరకు ఆరు ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఇందులో అన్ని సిరీస్‌లు ఇంగ్లాండే గెలిచింది. 2006లో డర్బీలో ఇంగ్లాండ్‌తో జరిగిన ఏకైక టీ20లో మాత్రం భారత్ గెలుపొందింది.

## భారత షాట్‌పుట్ క్రీడాకారిణి జాస్మిన్ కౌర్‌పై సస్పెన్షన్

భారత ప్రముఖ షాట్‌పుట్ క్రీడాకారిణి జాస్మిన్ కౌర్ డోపింగ్ పరీక్షలో విఫలం కావడంతో జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ ఆమెను తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. నాడ్ విడుదల



చేసిన సస్పెండ్ చేయబడిన క్రీడాకారుల జాబితాలో జాస్మిన్ కౌర్ పేరు కూడా ఉంది. 22 ఏళ్ల జాస్మిన్ కౌర్.. ఈ ఏడాది డెహ్రాడూన్‌లో జరిగిన క్రీడల్లో 15.97 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ త్రోతో బంగారు పతకం సాధించింది. పంజాబ్‌కు చెందిన ఈ క్రీడాకారిణి గత ఏడాది జరిగిన విశ్వవిద్యాలయాల మధ్య పోటీలలో 14.75 మీటర్లు త్రో చేసి రెండో స్థానంలో నిలిచింది. ఆమెకు దగ్గు మందులలో సాధారణంగా కనిపించే టెర్బుటాలినే అనే ఉత్ప్రేరకం డోపింగ్ పరీక్షలో కనుగొనబడింది. ఇదిలా ఉండగా.. 20 ఏళ్ల లోపు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజత పతకం సాధించిన రెజ్లర్ నితికపై 4 సంవత్సరాల నిషేధం విధించబడింది. ఈ నిషేధం గత ఏడాది మే 28 నుంచి అమల్లోకి వచ్చింది. పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంతో పాటు ఆసియా ఛాంపియన్ షిప్‌లో రజత పతకం సాధించిన జూనియర్ ప్రపంచ ఛాంపియన్ రెజ్లర్ రితిక హుడాకు కొన్ని రోజుల క్రితం విధించిన నిషేధాన్ని అనుసరించి, ఇప్పుడు మరో ఇద్దరికి నిషేధం విధించబడింది.రితిక హుడాకు జులై 7న తాత్కాలిక నిషేధం విధించబడింది. ఢిల్లీలో జరిగిన ఎంపిక పోటీల సందర్భంగా నాడా సేకరించిన మూత్ర నమూనాలో డోపింగ్‌కు పాల్పడినట్లు కనుగొనబడటంతో ఈ చర్య తీసుకున్నారు. ఈ వరుస సంఘటనలు భారత క్రీడా ప్రపంచంలో పెద్ద సంచలనం సృష్టించాయి. డోపింగ్ వాడకం పట్ల క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తేల్చి చెప్పారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**